# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం | 19 ఏప్రిల్, 2026 | పేజీలు : 08


## 22న పట్టుబడిన వాహనాలకు వేలం



**ప్రజాపక్షం/తొర్రూరు :** గుడుంబా సంబంధిత కేసుల్లో పట్టుబడి సీజ్ చేసిన వాహనాలకు ఈ నెల 22న వేలం వేయనున్నట్లు తొర్రూరు ఎక్సైజ్ సీఐ బూస అశోక్ తెలిపారు. తొర్రూరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టుబడిన వాహనాలను ఈ నెల 22న ఉదయం ఎనిమిది గంటలకు వేలం వేస్తామని తెలిపారు. వరంగల్ డిప్యూటీ కమిషనర్ జి.అంజన్‌రావు ఆదేశానుసారం సహాయ ఎన్‌ఫోర్స్‌మెంట్ జిల్లా సూపరింటెండెంట్ సమక్షంలో ఈ వాహనాలకు వేలం వేస్తామని సీఐ బి.అశోక్ తెలిపారు. స్థానిక ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఆవరణలో జరిగే ఈ బహిరంగ వేలంలో ఆసక్తి కలిగిన వారు ముందస్తుగా యాభై శాతం ధరావత్తు చెల్లించి అర్హత కలిగిన గుర్తింపు పత్రాలతో వేలంలో పాల్గొనవచ్చని తెలిపారు.

# యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్న ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు





### హెలిప్యాడ్,సభ స్థలి ఏర్పాట్లు
### ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్‌పి

**ప్రజాపక్షం/భూపాలపల్లి:** ఈనెల 20న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన ఏర్పాట్లను ముమ్మురంగా కొనసాగుతున్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం నస్తూరుపల్లి లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభ పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్ కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సభా స్థలం, హెలిప్యాడ్, పార్కింగ్ ప్రాంతాలు, సభా వేదికను వారు సమగ్రంగా తనిఖీ చేశారు. సభ ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్న బారికేడ్లు, స్టేజ్ స్థితిగతులపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పార్కింగ్ సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించిన కలెక్టర్, అవసరమైతే అదనపు స్థలాన్ని చదును చేసి వాహనాల నిలుపుదల సౌకర్యాన్ని విస్తరించాలని సూచించారు. హెలిప్యాడ్‌ను పరిశీలించిన సందర్భంగా, దుమ్ము ఎగరకుండా నీరు చల్లడంతో పాటు స్థలాన్ని సమంగా చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్ బి ఈ.ఈ రమేష్, డీఎస్పీ సూర్యనారాయణ, సీఐలు, ఎస్సైలు తదితర అధికారులు పాల్గొన్నారు.

### సంగారెడి,అందోల్ నియోజకవర్గాల
# సమస్యలపై కలెక్టర్ వినతి



### ఎమ్మెల్యే చింతాప్రభాకర్

**ప్రజాపక్షం/సంగారెడ్డి :** సంగారెడ్డి అందోల్ నియోజకవర్గాల కీలక సమస్యలపై సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే చింతాప్రభాకర్ అందోల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ లు కలెక్టర్‌కు పి.ప్రావీణ్యకు వినతి పత్రం అందజేసారు. అందోల్ ప్రాంత రైతులపై చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ సింగూరు ప్రాజెక్టు నుంచి నీటి అసమాన పంపిణి కారణంగా అందోల్ ప్రాంత రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అందోళన వ్యక్తం చేశారు. గత రెండున్నర సంవత్సరాలుగా లెఫ్ట్ కాలువ ద్వారా ఒక్క చుక్క నీరు కూడా విడుదల కాలేదని ,మరోవైపు దిగువ ప్రాంతాలు, ఘనాపూర్ ఆయకట్టు ప్రాంతాలకు మాత్రం నీరు అందుతున్నదని తెలిపారు. సింగూరు డ్యామ్‌లో తగినంత నీరు ఉన్నప్పటికి రిఫేర్ పనులు పేరుతో ఆలస్యం జరుగుతొందని విమర్శించారు. దీంతో పుల్కల్ ,అందోల్ మండలాల్లోని విస్తారమైన సాగుభూములు , నీటి లేమితో నిర్జీవంగా మారుతున్నాయని పేర్కొన్నారు. గత రెండు యాసంగి సీజన్లలో రైతులు పంటలు వేయకుండా భూములను పాడుబడినట్లే ఉంచాల్సి వచ్చిందని తెలిపారు. ఇటీవల డ్యామ్ నీరు ముందస్తు సమాచారం లేకుండా విడుదల చేయడంతో పోచారం, ముద్దాయిపేట, పుల్కల్, మిన్పూర్, ఈసోజిపేట, గంగోజిపేట్, గ్రామాల్లో వరదలు సంబవించి వందల ఎకరాల పంటలు మునిగిపాయాయని చెప్పారు. అయినప్పటికి బాదిత రైతులకు ఇప్పటి వరకు పరిహారం అందలేదని అన్నారు.

**సంగారెడ్డి నియోజకవర్గ సమస్యలు**

సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ నియోజకవర్గంలోని పలు పెండింగ్ పనుల వివరాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. గిర్మాపూర్ సాంఘీక సంక్షేమ శాఖ హాస్టల్ తాగు నీటి సమస్య తీవ్రంగా ఉందని దాని పరిష్కారానికి వెంటనే ఆర్‌ఓ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరారు. వెంటనే స్పందించిన కలెక్టర్ ఆర్‌ఓ ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేస్తామని ఎమ్మెల్యేకు తెలిపారు. అలాగే నియోజకవర్గంలో కొనసాగుతున్న పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఇద్దరు నేతలు ప్రజా సమస్యలను ప్రాధన్యతగా తీసుకుని త్వరిత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. కార్యక్రమంలో నాయకులు జైపాల్ రెడ్డి, మాజీ సీడీసీ చైర్మేన్ కాసాల బుచ్చిరెడ్డి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారం చిన్నారుల ఆరోగ్యానికి పునాది

### కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** పోషకాహారం చిన్నారుల ఆరోగ్యానికి పునాదియని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు.శనివారం హనుమకొండ జిల్లా కాజీపేట మండలం మడికొండ రైతు వేదికలో పోషణ్ పక్వాడ వారోత్సవాలలో భాగంగా మండల స్థాయి పోషణ్ మేళా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి హాజరై పలు కార్యక్రమాలను పరిశీలించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పూర్వ ప్రాథమిక విద్యార్థుల ఎగ్జిబిషన్, స్థానికంగా లభించే వనరులతో తయారు చేసే పోషకాహార పదార్థాల స్టాల్స్, చిరుధాన్యాలతో కూడిన ఆహార ప్రదర్శనలను కలెక్టర్ సందర్శించారు.పలు అంగన్వాడీ కేంద్రాలకు చెందిన చిన్నారులకు కలెక్టర్ సమక్షంలో అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. కొత్తగా చేరిన చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం కూడా చేపట్టారు. పూర్వ ప్రాథమిక విద్యార్థులకు కలెక్టర్ చేతుల మీదుగా దుస్తులు పంపిణీ చేశారు. విద్యార్థుల ప్రగతి రికార్డులను పరిశీలించి, వారి అభివృద్ధిపై సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు యోగా శిక్షణ ఇవ్వాలని సూచించారు. ప్రతి రోజు కరెక్యులంలో భాగంగా కనీసం 15 నిమిషాల పాటు యోగా చేయించాలని సూచించారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని వినియోగించడంతో పాటు ఇంటి వద్ద కూడా పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కడిపికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ భజన్ లాల్, కాజీపేట తహసీల్దార్ రాజు, ఎంఈఓ మనోజ్ కుమార్, ఆయుష్ విభాగం జిల్లా ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ భాను ప్రకాష్, అంగన్వాడీ సూపర్వైజర్లు సృజన, రజిత, కవిత, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు, పూర్వ ప్రాథమిక విద్యార్థులు మరియు వారి తల్లులు పాల్గొన్నారు.



## గొల్లపల్లిలో విద్యుత్ షాక్ తో పెయింటర్ మృతి

**ప్రజాపక్షం/ కొండాపూర్:**విద్యుత్ సాక్ తో పెయింటింగ్ పనిచేస్తున్న యువకుడు మృతి చెందిన సంఘటన కొండాపూర్ మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఈ ప్రమాదం సంభవించిన వెంటనే స్థానికులు సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకొని వెళ్లగా అక్కడ డాక్టర్ పరిశీలించి కరెంటు షాక్ కొట్టడం వల్ల జమాల్ మృతి చెందినట్లు డాక్టర్ నిర్ధారించారని తెలిపారు. మృతిని బార్య ఆస్గరి బేగం, ఇచ్చిన పిర్యాదు మేరకు పిర్యాదును స్వీకరించామని తెలిపారు.

## పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమని సిపిడిఒ సరిత అన్నారు. శనివారం మండలంలోని ఇటిక్యాల అంగన్‌వాడి కేంద్రంలో గర్భిణీలకు సామూహిక సీమంతలు నిర్వహించారు. అనంతరం అంగన్‌వాడి కార్యకర్తలకు ప్రభుత్వం పంపిణీ చేసిన సెల్‌ఫోన్లను అందజేశారు. అంగన్‌వాడి టీచర్లకు అందజేసిన సెల్‌ఫోన్‌లో ప్రతి రోజు అంగన్‌వాడి కేంద్రాలకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు అన్‌లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్ కవిత, మాజీ జడ్పీటిసి లక్ష్మారెడ్డి, సర్పంచ్ రాజలింగం, డాక్టర్ సత్యప్రకాశ్, దీపాంజలి తదితరులు పాల్గొన్నారు.

## బెజ్జంకిలో హిందూ సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/బెజ్జంకి:**ఈ నెల 23న మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించే హిందు సమ్మేళనం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఉత్సవ సమితి అధ్యక్షుడు సర్పంచ్ బొల్లం శ్రీధర్ అన్నారు.శనివారం మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయం వద్ద పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని హిందు సోదరులు కుల మతాలకు పార్టీలకు అతీతంగా మనమంతా భారతీయులం అనే భావనతో పాల్గొని సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల తాజా మాజీ ప్రజాప్రతినిధులు,వివిధ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో వార్షికోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/ కొండాపూర్ :** కొండాపూర్ మండల పరిదిలోని చెర్ల గోపులారం అంగన్వాడీ సెంటర్ లో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా చిన్నారుల కనబరిచిన ప్రతిభకు గాను ప్రతిభ పత్రాలు అందజేశారు. చిన్నారులకు అన్న ప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా అంగన్వాడీ టీచర్ అనసూయ మాట్లాడుతూ గ్రామ ప్రజలు అంగన్వాడీ సేవలను పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలు ప్రైవేటు స్కూళ్లకు ఏ ఒదజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాద్యాయులు లక్ష్మ ణ్, ఉపాద్యాయురాలు పద్మ, సర్పంచ్ మహేశ్వరి, అంగన్వాడీ ఆయా నిరూప, వార్డు మెంబర్లు సుజాత వీరమణి, అంగన్వాడి పిల్లల తల్లులు, సుజాత ,సూర్యకళ ,నాగమణి,, రజిని,, మనీషా, తదితరులు పాల్గొన్నారు.

## కూళేశ్వరం ప్రాజెక్టును మళ్లీ ఏలా మరమత్తు చేస్తారు



**ప్రజాపక్షం / హుస్నాబాద్ :**ఏప్రిల్ 18. 60 ఏళ్ల ఆధికారం చేపట్టి ఒక్క ప్రాజెక్టు కట్టిన నాయకులు నేడు 10 ఏళ్లలో కాళేశ్వారం ప్రాజెక్టు తో పాటు 6 ప్రాజెక్టులు కట్టి తెలంగాణ ప్రజలకు సాగు నీరు , త్రాగు, ఆందించిన ఘనత కె సీ ఆర్ దే నని ఆందులో కొద్దిపాటి తేడతో ఒక్క పిల్లరు కుంగితే కొట్టుకు పోయిన కూళేశ్వారం ప్రాజెక్టును మళ్లి ఏలా మరమత్తులు చేస్తారని కరీంనగర్ మాజీ పార్ల మెంటు సభ్యులు బోయిని పెల్లి వినోద్‌కుమార్ , మాజీ హుస్నాబాద్ ఎమ్మెల్యే ఓడితెల సతీష్‌బాబుల నిలదీశారు. శనివారం హుస్నాబాద్ పట్టణ శివారు లో శుభం గార్డెన్‌లో హుస్నాబాద్ నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడు తెలంగాణ ప్రజలు సాగు నీరు త్రాగు , సాగు నీళ్లు లేక ఆల్లాలాడుతున్న సమయంలో సుధీర్ఘ ఆలోచనలతో ఆధికారుల, మెధావుల నిర్ణయంతో కాళేశ్వారం ప్రాజెక్టు నిర్మించామని దానితో రాష్ట్రవ్యాప్తంగా సాగునీటి ప్రాజెక్టులు కట్టామని ఆన్నారు. మళ్లి ఇప్పుడు ఎంపిటీసీ , జడ్పిటీసీ ఎన్నికల వస్తున్న తరుణంలో కాళేశ్వారం ప్రాజెక్టును నెల రోజుల్లో మరమత్తు చేయాని ఆధికారులను ఆదేశించడమీ ఆతి తెలివికి నిదర్శనంగా వారు విమర్శించారు. 420 హామీలతో ఆధికారం చేపట్టి నేడు ఒక్కటి కూడ ఆమలు చేయక పోవడంమే కాక బిఆర్ ఎస్ ప్రభుత్వం ఆభివృద్ధిచేస్తే బాకిఆయింది మీరు ఏమీ చేయకుండ 30 నెళ్లలో ఆప్పులు చేశారని ఆరోపించారు. దేశంలో ఒక్కడ లేని విధంగా తెలంగాణ ప్రజలకు కె సీ ఆర్ ఆనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఆనేక మందికి జీవనోపాధికల్పించాడని వారు గుర్తు చేశారు. గత స్థానిక ఎన్నికల్లో చిల్లర రాజకీయాలు చేసి ప్రజలకు తప్పుతోవ పట్టించి ఆధికారులను బెదిరించి బిఆర్ ఎస్ నుంచి గెలిచిన వారిని సైతం కాంగ్రేస్ పార్టీలో కలుపుకుని గొప్పలు చెప్పుకునే నాయకుడిని నేడు హుస్నాబాద్ ప్రజలు చూస్తున్నరని ఆరోపించారు. ఆతి త్వరలో జరగబోవు స్థానిక ఎంపిటీసీ జడ్సిటీసి ఎన్నికల్లో గ్రామా గ్రామాన బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులును గెలిపిం చాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కటి కూడ మరో రెండు ఏళ్లలో జరగబోవు ఎన్నికల్లో కె సీ ఆర్ నా యకత్వంలో తెలంగాణరాష్ట్రంలో గులాబి జెండ ఎగురవేస్తున్నమని వారు తెలిపారు. సోమవారం జగిత్యాల జిల్లాలో జరుగు జైత్ర యాత్ర సంఖ్యంలో పాల్గోన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ హనుమకొండ జడ్పిచైర్మెన్ సుధీర్‌కుమార్ , సిద్ధిపేట జిల్లా వైస్ చైర్మెప్ ఆర్ రాజారెడ్డి, మున్సిపల్ చైర్‌మెన్ సుద్దాల చెందయ్య, బిఆర్ ఎస్ రాష్ట్ర నా యకులు రవిందర్‌రావువ, సారబుడ్ల ప్రభా కర్‌రెడ్డి ఎ ంపిపిలు జడ్పిటీలు సర్పంచులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## రైతుల మేలు కోసమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు



**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట:** రైతులకు మద్దతు ధర దక్కాలనే ఉద్దేశంతో రైతుల నుండి నేరుగా ధ్యానం కొనుగోలు చేస్తుందని, రైతులు పండించిన చివరి గింజ వరకు వడ్ల కొనుగోలు చేస్తామని బైరాన్‌పల్లి సర్పంచ్ బర్మ రాజ మల్లయ్య అన్నారు. శనివారం ధూల్మిట్ట మండలం బైరాన్‌పల్లి గ్రామంల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలని గ్రా స్థానిక రైతులతో కలసి ప్రారంభించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ.. దలారులతో నష్టం పోతున్న రైతులకు, రైతు వ్యవసాయ కొనుగోలు కేద్రాలు ద్వార అమ్ముకొవడంతో లాభాలు పోందవచ్చని తెలిపారు. దలారులు తమ ఇష్టా రాజ్యంగా వరి ధాన్యాని క్వింటాలుకు తక్కువ రూపాయలు చెలించి ధాన్యం దండుకుంటున్నారని, వారినుండి రైతులను కాపాడడానికి ఈ కేంద్రాలు ఉపకరిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులతో పాటుగా రైతులు తదితరులు పాల్గోన్నారు.

## భారత దేశంలో నిశ్శబ్దంగా విస్తరిస్తున్న లివర్ వ్యాదులు



**ప్రజాపక్షం/ రాంచంద్రాపురం :** వర్డల్ లివర్ డే (ఏప్రిల్ 19 ) సందర్బంగా మెడికవర్ హాస్పిటల్స్ దేశంలో వేగంగా పెరుగుతున్న లివర్ వ్యాదులపై అందోళన వ్యక్తం చేస్తూ ప్రజలు వెంటనే అప్రమత్తంగా ఉండాలని సూచించింది. డాక్టర్ సబ్బు సూర్య ప్రకాష్ కన్సల్టెంట్ గ్యాస్ట్రో ఎంటరిలజిస్ట్ మెడికవర్ హాస్పిటల్స్ చందానగర్ మాట్లాడుతూ ప్రస్తుతం భారత దేశంలో ప్రతి ముగ్గురిలో ఒకరికి ప్యాటీ లివర్ సమస్య ఉండే అవకాశం ఉందని , ముఖ్యంగా యువతలో ఈ సమస్య పెరుగుతున్న తీరు అందోళన కలిగిస్తోందని తెలిపారు. ఆయన వివరణ ప్రకారం నాన్ అల్కహాలిక్ ప్యాటీ లివర్ డిసీజ్ ( NAFLD) ప్రస్తుతం అత్యంత సాదారణ లివర్ వ్యాదిగా మారింది. అధికంగా ప్రాసెస్ట్ పుడ్, తీసుకోవడం ,వ్యాయామం లేకపోవడం ,ఉబకాయం, మధుమేహం, మద్యం సేవించడం వంట కారణాలు ప్రదాన కారణాలుగా నిలుస్తొన్నాయి. అదిక ప్రమాద గుంపుల్లో ఈ వ్యాది ప్రబలత 50 శాతం వరకు నమోదవుతుంది. లివర్ చేస్తే ఇది సిరోసిన్ లివర్, ఫెయిల్యూరీ లివర్ క్యాన్సర్‌కు దారి తీసే ప్రమాద గుంపుల్లో ఈ వ్యాది ప్రభలత 50 శాతం వరకు నమోదవుతుంది. లివర్ వ్యాదులు ,ప్రారంభ దశలో స్పష్టమైన లక్షణాలు కనిపించవు, చాలా సందర్భాల్లో వ్యాది తీవ్రమైన దశకు చేరుకున్న తరువాత మాత్రమే గుర్తించబడుతుంది. నిర్లక్ష్యం చేస్తే ఇది సిరోసిస్ లివర్ ఫెయిల్యూర్ ,లివర్ క్యాన్సర్ కు దారితీసే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ప్రమాదాన్ని ముందుగానే గుర్తించేందుకు క్రమం తప్పకుండా హెల్త్ చెకప్‌లు, లివర్ ఫంక్షన్ టెస్టులు, చేయించుకోవడం అవసరమని ఆయన అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో లివర్ ట్రాన్స్ ప్రాంట్ ప్రాణాలను రక్షించే మార్గంగా నిలుస్తుంది. అయితే నివారణే ఉత్తమ చికిత్స అని డా. సబ్బు సూర్య ప్రకాష్, పేర్కొన్నారు. వరల్డ్ లివర్ డే సందర్బంగా ప్రతి ఒక్కరూ తమ లివర్ ఆరోగ్యంపై శ్రద్ద పెట్టాలని మెడికవర్ హాస్పటల్స్ విజ్ఞప్తి చేసింది.

## సచివాలయంలో మంత్రి గడ్డం వివేక్‌ను కలిసిన కాట శ్రీనివాస్ గౌడ్



**ప్రజాపక్షం/ రాంచంద్రాపురం:** తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర కార్మిక ఉపాది శిక్షణ కర్మాగారాలు ,గనుల ,భూగర్బ శాస్త్ర శాఖల మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కాట శ్రీనివాస్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా పటాన్‌చెరు నియోజకవర్గానికి సంబందించిన పలు అభివృద్ధి పనులు ,ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా స్థానిక మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రజా సమస్యలపై చర్చించారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి గడ్డం వివేక వెంకటస్వామ హామి ఇచ్చారు. ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

## బాలికల ఉన్నత పాఠశాలలో శౌచాలయాల ప్రారంభం

**ప్రజాపక్షం/ కొండాపూర్:** విద్య వైద్యం సామాజిక రంగాల్లో సేవలు అందిస్తూ సమాజానికి చేయూతనిస్తుందని రోటరీ క్లబ్ ఆప్ లెక్ డిస్ట్రిక్ మెయినాబాద్ అద్యక్షుడు ఓదెల రాజశేఖర్ అన్నారు. శనివారం కొండాపూర్ మండంలోని అనంతసాగర్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో రోటరీ క్లబ్ ఆద్వర్యంలో నిర్మించిన శౌచాలయాలను అద్యక్షుడు ఓదెల రాజశేఖర్ ,సెక్రటరీ శివాణి ప్రారంభించారు. ఈ సందర్బంగా పాఠశాల ప్రధానోపాద్యాయురాలు వినాదరి అద్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాజ సేవే తమ లక్ష్యమని అన్నారు. పాఠశాలలో బాలికలకు శౌచాలయాలు లేమి వల్ల ఎదురవుతున్న ఇబ్బందులను గుర్తించి వాటి నిర్మాణం చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా పాఠశాలకు అవసరమైన మౌళిక వసతులను కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. పది తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు సాదించిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు రోటరీ క్లబ్ చేయూతనందించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆప్ చందానగర్, అద్యక్షుడు రంజిత్ , సెక్రటరీ శ్రీనివాస్ ,డైరెక్టర్ సునీత కుమారి, సభ్యులు రాచన్న, వినోద్ కుమార్; బలరాం, రాజు ప్రబావతి, ఉపాద్యాయులు శారదా, నసీమా ,ఉషారాణి, వీరేశం, శ్రీనివాస్ ,ధనలక్ష్మి , కాంట్రాక్టర్ శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన..

**ప్రజాపక్షం/బెజ్జంకి:**మండల పరిధిలోని దాచారం గ్రామంలో సన్ రైజ్ హస్పిటల్ కరీంనగర్ వారి సహకారంతో శనివారం సర్పంచ్ బైర మానస రాజేందర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించారు.ఈ సంధర్భంగా గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దీటి బాల్‌నర్సు,వార్డు సభ్యులు,హస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన డిఆర్డీప పిడి..



**ప్రజాపక్షం/బెజ్జంకి:**మండల పరిధిలోని గుండారం గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పనులను శనివారం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డిఆర్డీఏ) పిడి జయదేవ్ ఆర్య క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సంధర్భంగా పనుల నాణ్యత,కూలీల పరిస్తితులపై వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు.అలాగే రైతులకు మౌళిక సదుపాయాలను కల్పించాని సిబ్బందికి సూచించారు.వీరి వెంట ఎంపిడివో ప్రవీణ్,ఏపివో,టిఏ,సిసిలు తదితరులున్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/శివ్వంపేట :** అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతిచెందిన ఘటన శివ్వంపేట మండలం సికింద్లాపూర్ గ్రామ శివారులో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గోమారం గ్రామానికి చెందిన ఇక్కిరి మల్లేశ్ (57) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నెల 17వ తేదిన సాయంత్రం 6.30 గంటలకు వారి వ్యవసాయ పొలానికి వెళ్లి బైక్‌పై ఇంటికి వస్తున్నట్టు ఇంటికి ఫోన్ చేసి చెప్పి బయలుదేరాడు. రాత్రి 10గంటలైనా ఇంటికి రాకపోవడంతో మృతుడి భార్య అనురాధ ఫోన్ చేయగా స్విచాఫ్ వచ్చింది. శనివారం ఉదయం సికింద్లాపూర్ శివారులోని గోమారం వచ్చే రోడ్డులో గొర్కంటి చిన్న నర్సమ్మ వ్యవసాయ పొలం వద్ద బోర్లపడి బైక్ రోడ్డు పక్క పడి ఉన్నదని చూసినవారు ఫోన్ చేశారు. వెంటనే కుటుంబీకులు చేరుకున్నారు. తన భర్త మృతిపై అనుమానాలు ఉన్నాయని మృతుడి భార్య అనురాధ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై మధుకర్‌రెడ్డి తెలిపారు.

## రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బిజెపి నాయకులు



**ప్రజాపక్షం/టేకుమట్లః** చట్టసభల్లో నియోజకవర్గాల పెంపు,మహిళా రిజర్వేషన్ల్ అమలుకు సంభందించిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లును అడ్డుకుని కుటిల బుద్ధి చూపెట్టిన కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా మండల కేంద్రంలో బిజేపి మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేశారు.ఈ సందర్బంగా ఆయాన మాట్లాడుతూ దేశ చరిత్రలో మహిళా సాధికారత కోసం కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన 131వ రాజ్యంగ సవరణ బిల్లును లోక్‌సభలో కాంగ్రెస్ వ్యతిరేకించడం ఆ పార్టీ మహిళా వ్యతిరేక ధోరణికి పరాకష్ట అని అన్నారు.దశాబ్ధాలుగా పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్లకు మోక్షం లభిస్తున్న తరుణంలో కేవలం రాజకీయ లబ్ధికోసం కాంగ్రెస్ అడ్డుతగలడం దుర్మార్గమన్నారు.కాంగ్రెస్ దేశంలోని కోట్లాది మంది మహిళల ఆకాంక్షలను అవమానించిందన్నారు.నియోజకవర్గాల పునర్విభజన ద్వారా చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచే చారిత్రక అవకాశాన్ని కాంగ్రెస్ కాలరాసిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీని మహిళలు తగిన బుద్ధి చెబుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపి మాజీ మండల అధ్యక్షుడు దేశెట్టి గోపాల్, జిల్లా నాయకులు కూర సురేందర్‌రెడ్డి, పంజాల కుమార్, బండారి సమ్మయ్య, బొడ్డు రాజేందర్, శ్రీను, రమేష్ తదితరులు పాల్గోన్నారు.

## అరుదైన లివర్ ట్యూమర్ విజయవంతంగా తొలగింపు

**ప్రజాపక్షం/వరంగల్‌టౌన్:** మెడికవర్ ఆసుపత్రిలో మరోసారి అత్యాధునిక వైద్య సేవల్లో తమ ప్రతిభను చాటుతూ, 33 ఏళ్ల యువకుడికి ఉన్న అరుదైన, క్లిష్టమైన లివర్ వ్యాధిని విజయవంతంగా చికిత్స చేశారు.రోగి లివర్‌లో పెద్ద పరిమాణంలో గడ్డతో ఆసుపత్రికి వచ్చారు. వైద్యుల సమగ్ర పరీక్షల అనంతరం, అది 10 సెం.మీ కంటే ఎక్కువ పరిమాణంలో ఉన్న జెయింట్ లివర్ ఎటిపికల్ హీమాంజియోమా అని నిర్ధారించారు. ఇలాంటి భారీ ట్యూమర్లు నొప్పి, పగిలిపోవడం, రక్తస్రావం, ఇన్‌ఫెక్షన్, సమీప అవయవాలపై ఒత్తిడి వంటి ప్రమాదాలకు దారితీయవచ్చని వైద్యులు గుర్తించి శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించారు.ఈ రోగికి డాక్టర్ సునీల్ నాగుల, కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్, నేతృత్వంలో రైట్ హెపాటెక్టమీ (లివర్ రిసెక్షన్) విజయవంతంగా నిర్వహించారు. ఈ శస్త్రచికిత్సలో హెడ్ ఆఫ్ అనస్థీషియా విభాగం డాక్టర్ వాసు, హెడ్ ఆఫ్ క్రిటికల్ కేర్ విభాగం డాక్టర్ లక్ష్మీ దీపక్, అలాగే వారి నిపుణుల బృందం కీలక పాత్ర పోషించారు. శస్త్రచికిత్స అనంతరం రోగి ఎటువంటి పెద్ద సమస్యలు లేకుండా సాఫీగా కోలుకున్నారు. అనంతర బయాప్సీ నివేదికలో ఆ గడ్డ లివర్ లింఫాంజియోమా అనే అరుదైన, లివర్ ట్యూమర్‌గా తేలింది.ప్రపంచ లివర్ దినోత్సవం 19 ఏప్రిల్ సందర్భంగా వైద్య బృందం లివర్ ఆరోగ్య పరిరక్షణపై ప్రజలకు ముఖ్యమైన సూచనలు అందించారు. పండ్లు, కూరగాయలతో కూడిన సమతుల్య ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, మద్యం సేవనాన్ని నివారించడం, సమయానికి లివర్ పరీక్షలు చేయించుకోవడం ద్వారా లివర్ సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని గణనీయంగాతగ్గించవచ్చని తెలిపారు.

## మృతుడి కుటుంబానికి యుబిఐ బీమా చెక్కు అందజేత

**ప్రజాపక్షం/కమలాపూర్:** కమలాపూర్ మండలంలోని అంబాల గ్రామానికి చెందిన పూజారి కుమారస్వామి ఇటీవల రోడ్డు మృతి చెందాడు. మృతుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కమలాపూర్ శాఖ లో (పిఎంఎస్‌బీవై) ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన చేసి ఉన్నారు. వారికి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిజిఎం కమలాకర్, కమలాపూర్ బ్రాంచ్ మేనేజర్ సోమ్లా సహకారంతో, అసిస్టెంట్ మేనేజర్ మహరాజ్, సంబంధిత యూనియన్ బ్యాంక్ మిత్ర సెంటర్ సభ్యుడు తౌటం కరుణాకర్ ఆధ్వర్యంలో రూ. 2 లక్షల చెక్కును మృతుడి భార్య పూజారి దేవికి అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ డిజిఎం కమలాకర్ మాట్లాడుతూ... ఖాతాదారులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కమలాపూర్, ఇతర బ్యాంక్



మిత్ర సెంటర్లలో బీమాకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అనివార్య కారణాల వల్ల ప్రమాదం జరిగి మృతి చెందిన వారి కుటుంబానికి ప్రమాద బీమా ఆసరాగా నిలుస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరు నిర్లక్ష్యం చేయకుండా బీమాను చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సమాజ సేవలో విద్యుత్ ఉద్యోగులు

**ప్రజాపక్షం/హనుమకొండ :** అందరి గృహాలలో "వెలుగులు ప్రసరిస్తున్నామో, అలాగే ఏన్పీడీసీఎల్ పరిధి లోని 17 సర్కిళ్లలోని పేదలు, దివ్యాంగులు, వృద్ధులు , అనాథ పిల్లల కొరకు పాటుపడుతున్న 17 స్వచ్ఛంద సంస్థల ద్వారా వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నా మని ఏన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి అన్నారు. హోప్ ఫుల్ హార్ట్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం హన్మకొండ, నక్కలగుట్ట సూపెరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు.ఈ సందర్బంగా సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ బాటసారుల దాహార్థిని తీర్చడానికి చలివేంద్రాలు ఏర్పాటు చేసి వారి దాహార్థిని తీర్చుతున్న హోప్ ఫుల్ హార్ట్ సొసైటీ సభ్యులను అభినందించారు . ప్రతి ఏటా క్రమం తప్పకుండ చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహాలను తీర్చిడం వారి సేవ గుణానికి నిదర్శనం అన్నారు. ఆర్థికంగా చేయూతనివ్వడానికి విద్యుత్ ఉద్యోగులందరూ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేదలకు, వృద్దులకు, వితంతువులకు ప్రతి నెల తమ



వంతు ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో 30 స్వచ్ఛంద సంస్థలకు మరింత చేయూత అందిస్తామని చెప్పారు. వరంగల్ , హన్మకొండ పరిసర ప్రాంతాలలో అవసరాల నిమ్మితం వచ్చే పేదలకు కడుపునిండా అన్నం పెట్టెలా ప్రతి విద్యుత్ ఉద్యోగి ముందుకు రావాలని సూచించారు . ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వి. మోహన్ రావు,వి.తిరుపతి రెడ్డి , టి. మధుసూదన్, సి. ప్రభాకర్ ,సి.ఈ లు కె . తిరుమల్ రావు, రాజు చౌహన్ , మాధవ రావు , సీజీఎం రవీంద్రనాథ్, హన్మకొండ ఎస్ ఈ , వి .శ్రీనివాస్ రావు , రాజ్ పాల్ , అసోసియేషన్ సంఘాల బాద్యులు , ఆర్టిజన్ జెఏసి రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు .

## క్యాన్సర్ రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యం

**ప్రజాపక్షం/కమలాపూర్:** మహిళల్లో వచ్చే గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ను నివారించేందుకు ప్రభుత్వం చేపట్టిన హెచ్‌పివి వ్యాక్సినేషన్ ప్రక్రియలో భాగంగా శనివారం కమలాపూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో ప్రత్యేక వ్యాక్సినేషన్ క్యాంప్‌ను కమలాపూర్ ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హన్మకొండ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అప్పయ్య ముఖ్య అతిథిగా హజరై వ్యాక్సినేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ.... భవిష్యత్తులో క్యాన్సర్ రహిత సమాజాన్ని నిర్మించడంలో ఈ టీకా కీలక పాత్ర పోషిస్తుందని అందుకోసం ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. 14 నుండి 15 ఏళ్ళ లోపు బాలికలు ఈ టీకా తీసుకోవడం ద్వారా గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ నుండి రక్షణ పొంద



వచ్చని వివరించారు. టీకా పూర్తిగా సురక్షితమని, తల్లి దండ్రులు ఎటువంటి ఆందోళన చెందకుండా తమ పిల్లలకు వ్యాక్సిన్ వేయించాలని కోరారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ, పౌష్టికాహారం తీసుకోవడం ఎంత అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో కేజిబివి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అర్చన, స్టాఫ్ నర్స్ ప్రమీల, రజిత, టిబి నోడల్ అధికారి ప్రభాకర్ పాల్గొన్నారు.

## దళిత క్రిస్టియన్స్‌పై సుప్రీంకోర్టు తీర్పును వెంటనే అమలు చేయాలి

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** దళిత క్రిస్టియన్స్ కు ఎస్సీ హోదా వర్తించదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై సీఎం రేవంత్ రెడ్డి స్పందన తెలిపాలనీ, కోర్టు తీర్పును వెంటనే అమలు చేయాలని మాల సంఘాల నాయకులు




డిమాండ్ చేశారు. శనివారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాల సంఘాల జేఏసీ గౌరవ సలహాదారుడు, రిటైర్డు డీఎస్పీ దామెర నర్సయ్య మాట్లాడుతూ... ఆగస్టు ఒకటిన ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు గైడ్ లైన్స్ పూర్తి స్థాయిలో వెలువడక ముందే సీఎం రేవంత్ రెడ్డి అత్యుత్సాహంతో నిండు శాసన సభలో ప్రకటించి, సుప్రీంకోర్టు సూచనలకు వ్యతిరేకంగా, అశాస్త్రీయమైన ఎస్సీ వర్గీకరణ చేశారని గుర్తు చేశారు. దళిత క్రిస్టియన్స్ ఎస్సీ హోదా రద్దు చేస్తూ సుప్రీంకోర్టు తీర్పు స్పష్టంగా ఇచ్చి, 20 రోజులు గడిచిన సీఎం నిర్ణయం తీసుకోకపోవడం, మౌనం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి బహుశా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు, గైడ్ లైన్స్ కు తేడా..తెలియడం లేదామో..! అని అనుమానం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో రిటైర్డు ఈఈ బండెల భద్రయ్య, మాల సంఘాల జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా కోకన్వీనర్లు శేషాద్రి నాగులు, వంగేటి రాజమౌళి, పోతుల కొమ్మలు, సాదు కుమార స్వామి,కట్ట బాబు, గొర్రె రమేష్,కొరివి అనీల్, కునమళ్ళ రవీందర్, బూజుగుండ్ల అనిల్,సదువాల సారంగ పాణి, సురాసి విక్రమ్, జిట అనిల్, దార నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## టిసిటిఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సును విజయవంతం చేయండి..

**ప్రజాపక్షం/నడికూడ :** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 30వ తేదీన హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించు రాష్ట్ర విద్యా సదస్సుకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో కదిలి విజయవంతం చేయ్యాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి,రాష్ట్ర కార్యదర్శి రావుల రమేష్ లు పిలుపునిచ్చారు.నడికూడ మండలంలోని నడికూడ,నార్లాపూర్,వరికోల్,చర్లపల్లి, పులిగిల్ల,కౌకొండ,చౌట్పర్తి,తదితర పాఠశాలల్లో రాష్ట్ర విద్యా సదస్సు గోడ పత్రికను మండల విద్యాధికారి కే.హనుమంతరావు,ప్రధానోపాధ్యాయులు రమాదేవి, వేణుగోపాల స్వామి,శ్రీహరి సమక్షంలో ఆవిష్కరించారు. పాఠశాలల ఉపాధ్యాయులు దొంతుల శ్రీనివాస్,శ్రావణ్ కుమార్,శివకుమార్,జయ, జ్యోత్స్న,సుమలత,శారద,శివ చేతన్ సుభాని,రాజు నాయక్,కుమార స్వామి రవీందర్,శంకర్,జితేందర్,భరత్ అరుణ,సర్దార్,రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ సమితి అధ్యక్ష, కార్యదర్శులుగా శ్రీనివాస్, శంకర్ రావు

**ప్రజాపక్షం/నడికూడ:** నడికూడ మండలంలోని ముస్త్యాలపల్లి గ్రామానికి చెందిన బోట్ల శ్రీనివాస్ ని నడికూడ మండల ఉద్యమ సమితి అధ్యక్షునిగా అలాగే ముండల పరిధిలోని కౌకొండ గ్రామానికి చెందిన మొర్తాల శంకర్ రావుని మండల ప్రధాన కార్యదర్శిగా నియమించామని ఇరువురు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఉద్యమ కారులతో కలిసి ఉద్యమ స్ఫూర్తి కలిగించి ఎంతో కష్టపడ్డందుకు గుర్తింపుగా తెలంగాణా రాష్ట్ర ఉద్యమ సమితి ఆధ్యక్ష కార్యదర్శులుగా నియమించి నియామక పత్రము అందజేయడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమితి జిల్లా అధ్యక్షులు లింగాల తిరుపతి తెలిపారు.ఇరువురికి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎన్యుమరేటర్లకు సూపర్ వైజర్లకు శిక్షణ

**ప్రజాపక్షం/వేలేరు:** భారతదేశ 2027 జనాభా జనగణన శిక్షణ తరగతులు వేలేరు మండల కేంద్రంలోని జిల్లా ప్రజాపరిషత్ పాఠశాలలో తహశీల్దార్ హెచ్ కోమి ఆద్వర్యంలో ఏన్యుమరేటర్లకు,సూపర్‌వైజర్లకు ఏప్రిల్ 18 ,నుండి21,వరకు మొదటి దశ,23,నుండి 25వరకు రెండవ దశ ఆరు రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతోంది. ఈసంధర్భంగా ఎంఆర్ఒ కోమి,ఎంపిడిఒ లక్ష్మి ప్రసన్న మాట్లాడుతూ భారతదేశ 2027 జనగణన డిజిటల్ పద్దతిలో మొబైల్ ఆప్‌ద్వారా ఎన్యుమరేటర్లకు, సూప్ వైజర్లకు మొబైల్ అప్లికేషన్ డేటా ఎంట్రీ జియో టాగింగ్ శిక్షణ ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంఆర్ఒ కోమి,లక్ష్మి ప్రసన్న, చంద్రమౌళి, డిప్యూటి తహశీల్దార్ విఠలేశ్వర్, ఆర్ఐ సురేందర్,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్తయ్య,ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ట్రైనర్స్ పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం లాండ్ ఫోన్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/వేలేరు:** గ్రామంలోని ప్రజలకు తమ వార్డులలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం(టెలిఫోన్) ల్యాండ్ లైన్ ఫోన్‌ను సద్వినియోగం చేసుకోవాలని వేలేరు గ్రామసర్పంచ్ బిల్ల యాదగిరి అన్నారు.శనివారం వేలేరు మండలకేంద్రంలోని గ్రామపంచాయితీ కార్యాలయంలో (టెలి ఫోన్)ల్యాండ్ లైన్ ఫోన్ ను ప్రారంబించారు .ఈసంధర్భంగా యాదగిరి మాట్లాడుతూ వేలేరు గ్రామంలోని ప్రజలు అనునిత్యం కార్యాలయాల చుట్టూ తిరుగాల్సిన అవరం లేకుండానే మీసమస్యలను నేరుగా(టెలి ఫోన్) ల్యాండ్ లైన్ ఫోన్ ద్వారా తెలియజేస్తే మీసమస్యల పరిష్కారం దిశగా పాలక వర్గం ద్వారా కృషి చేస్తామని ల్యాడ్‌లైన్ (టెలి ఫోన్ నెంబరు) 08711293885 ను సంప్రదించాలని కోరారు.

## హేమాచలంలో ఎపి హైకోర్టు జడ్జి

**ప్రజాపక్షం/మంగపేట:** మండలంలో ప్రముఖ పుణ్యక్షేత్రం మల్లూరు హేమచల శ్రీ లక్ష్మి నృసింహ స్వామి ఆలయానికి శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు జడ్జి ఎన్ హరినాద్ దంపతులతొ శ్రీ లక్ష్మి నృసింహ స్వామి చెంచు లక్ష్మి ఆదిలక్ష్మి అమ్మవార్లను దర్శించుకున్నారు. ముందుగా వారిని ఆలయ సాంప్రదాయం ప్రకారం దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఏం వీరాస్వామి ఆలయ అర్చకులు స్వాగతం పలికారు తరువాత వారి పేరు మీద అర్చన చేసి స్వామి వారి విశిష్టత వివరించి ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు శేష వస్త్రలు అందచేసారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ప్రధాన అర్చకులుముక్కామల రాజశేఖర్ రవీందర్, సిఐ శ్రీనివాస్, ఎస్ఐ టీవీఆర్ సూరి, గారి సురేష్, సమ్మయ్య, పొలిస్ కోర్టు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## హైకోర్టు ఆదేశాలను ధిక్కరించిన అధికారులు..?

**ప్రజాపక్షం/కాటారం:** హైకోర్టు ఆదేశాలు ధిక్కరిస్తూ పట్టా భూమిలో నిర్మించుకున్న ఇంటిని అధికారులు అకారణంగా కూల్చివేసారని కాటారం మండలం పోతులవాయి గ్రామానికి సంబందించిన పొట్ట పోచమ్మ,భర్త పొట్ట పోచయ్య ఆవేదన వ్యక్తం చేసారు. శనివారం భూమి వద్ద పాత్రికేయులతో మాట్లాడుతూ పోతులవాయి శివారులోని 254/2 సర్వే నంబరు గల భూమి 1996లో పట్టా ఇచ్చారని అప్పటి నుండి 30 సంవత్సరాలు కావస్తున్న భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని అన్నారు. ఇటీవల కొంతమంది భూ ఖబ్జాకు ప్రయత్నిస్తున్నారని ఈ నెల 9వ తేదీన పోలీసు,రెవెన్యూ అధికారులు తమకు ఉన్నతాధికారుల ఆర్డర్లు ఉన్నాయని సర్వే నిర్వహిస్తామని చెప్పి ఎలాంటి సర్వే నిర్వహించకుండా దౌర్జన్యంగా తమ ఇంటిని కూల్వియడంమే కాకుండా తనను బలవంతంగా ఈడ్చుకుని వెళ్లి జీపులో ఎక్కించి తన కళ్లముందే తన ఇంటిన కూల్చేసారని ఆవేదన వ్యక్తం చేసారు.కోర్టు తీర్పును ధిక్కరిస్తూ దౌర్జన్యంగా చట్టాలను ఉల్లంఘించడంతో పాటు మానవహక్కులకు భంగం కలిగించారని అన్నారు.అనంతరం మహుజన సమాజ పార్టీ భూపాలపల్లి,పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ఇరికిల్ల రాజనర్సయ్య మాట్లాడుతూ దౌర్జన్యంగా ప్రవర్తించిన పోలీసు,రెవెన్యూ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. పొట్ట పోచ్చమ్మ,పొట్ట పోచయ్యలకు సంబందించిన భూమిని ఖబ్జాకు ప్రయత్నిస్తే చట్టపరమైన చిక్కులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు.ఈ విషయంపై రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు,జిల్లా కలెక్టర్ ,ఎస్పి తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.బహుజన్ సమాజ్ పార్టీనాయకులు సదానందం, నియోజక వర్గ ఇంచార్జి రవికుమార్,తదితులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ప్రాణాలను రక్షించండి

ఇంచర్ల గ్రామ సర్పంచ్ ముశ్నిపెల్లి కుమార్ గౌడ్

**ప్రజాపక్షం/ములుగుః** రక్తదానం చేసి ప్రాణాలను కాపాడాలని ఇంచర్ల గ్రామ సర్పంచ్ ముశ్నిపెల్లి కుమార్ గౌడ్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శిభిరంలో ఇంచర్ల గ్రామ సర్పంచ్ ముశ్నిపెల్లి కుమార్ గౌడ్ పాల్గొని రక్తదానం చేశారు. దీనితో ఆయన రక్తదానం చేయడం 15వ సారి. రోడ్డు యాక్సిడెంట్‌లకు గురై కొందరు, వివిధ అనారోగ్య కారణాలతో మరికొందరు సమయానికి రక్తం అందక ప్రాణాలు కోల్పోతుండడం దురదృష్టకరమని, అలాంటి క్షతగాత్రులకు లేదా బాధితులకు సమయానికి రక్తం అందేలా చూడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. చాలా మందిలో రక్త ఇస్తే బలహీనపడతామనే అపోహ ఉందని, ఒక మనిషి ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం ఇవ్వచ్చున్నారు. నిత్యం మన శరీరంలో రక్తకణాలు అభివృద్ధి చెందుతూనే ఉంటాయి. కాబట్టి అలాంటి అపోహలే లేకుండా అందరూ విధిగా రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి రక్తదాన శిభిరాలను నిర్వహించి బాధితులకు సరఫరా చేస్తున్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారిని అభినందించారు. సర్పంచ్‌తో పాటు ఇంచర్ల గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మాదాసు శ్రీను, పాల్గొని రక్తదానం చేశారు.

## మేడారం ప్రధాన పూజారి అక్రమ దందాలపై విచారణ చేయాలి

**ప్రజాపక్షం/తాడ్వాయిః** ఆసియా ఖండంలోనే అతి పెద్ద గిరిజన జాతర కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా ప్రసిద్ధి చెందిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ప్రధాన పూజారి పేరుతో చేసే అరాచకాలకు హద్దు అదుపు లేకుండా సమ్మక్క తల్లి పేరు ప్రతిష్టలకే భంగం కలిగించేలా ప్రవర్తిస్తున్న సిద్దబోయిన జగ్గారావును ప్రధాన పూజారి పదవి నుండి తొలగించాలని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మల్యాల మనోహర్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ మేడారం ప్రధాన పూజారి సిద్దబోయిన జగ్గారావు, అతని అనుచరులు గిరిజనేతరుడైన ముదురుకోల సదానందం అనే వ్యక్తులు స్థానిక గిరిజనుడైన మల్లెల లింగరాజు భూమి కబ్జాకు ప్రయత్నిస్తూ తన అనుచరులతో బెదిరింపులకు గురి చేస్తూ భయబ్రాంతులకు గురి చేస్తున్నారని 8 డిసెంబర్ 2025లో ములుగు జిల్లా ఎస్‌పి కార్యాలయంలో, డిఎస్‌పి ఆఫీస్‌లో కంప్లైంట్ ఇచ్చారని, తన అనుచరుడైన ముద్రకొల సదానందం మాకు సంబంధించిన భూమిని అక్రమంగా రెంటుకు ఇచ్చి అడ్డుకోబోయిన మాపై స్థానికులతో దాడి చేయించడానికి బెదిరింపులకు గురి చేయకడం జరిగిందని ములుగు జిల్లా ఎస్‌పి కార్యాలయంలో, డిఎస్‌పి కార్యాలయంలో కంప్లైంట్ ఇచ్చి 4 నెలలు గడిచినా కానీ ఇంత వ రకు నిందితులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. స్థానిక ఎంఎల్‌ఏ, మంత్రి సీతక్క స్పందించి బాధితులకు న్యాయం చేయాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పిలుపునివ్వడం జరిగింది. మేడారంలో కొన్ని ఇళ్లు బఫర్ జోన్‌లో ఉన్నాయి. వాటిని తీసివేయాలని నోటీసులు ఇవ్వడం వారి అభివృద్ధిని ఓర్వలేని ఓ పెద్ద మనిషి చేసిన పని అని స్థానికులు అనుకోవడం, 30 ఎకరాల ఫారెస్ట్ భూమిని అక్రమించినా జిల్లా అటవీశాఖ అధికారి స్పందించకపోవడం కోర్టు ఆర్డర్‌ను సైతం లెక్క చేయకపోవడం పూజారులు వారి వంశపారంపర్య ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికేట్లు పరిశీలిచిన తర్వాతనే వారికి హుండీలో వాటా వన్ బై థర్డ్ పంచాలని కోర్టు ఆర్డర్‌ను ధిక్కరించడం స్థానిక గిరిజన పూజారుల ఆడబిడ్డలు, కొబ్బరికాయలు అమ్ముకోవాలన్న పూజార్ల సంఘానికి ఒకరికి రూ.5వేల చొప్పున వసూలు చేయడం ఇన్ని దందాలు జరుగుతున్న ప్రభు త్వం ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని, జిల్లా స్థాయి ప్ర తినిధులు ఎవరో అతని వెనుక ఉండి నడిపిస్తున్నారని కో ణంలో స్థానికుల ఊహాగానాలు గిరిజనుల మధ్య ఇన్ని దారుణాలు జరుగుతున్న పేదలను రక్షించాల్సిన జిల్లా యంత్రాంగం కొంత మంది నియంత నిందితులను కాపాడడానికి కారణం ఎవరు? అతని అరాచకాలపై త్వ రగా విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాల ని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మల్యాల మనోహర్ డిమాండ్ చేశారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత



**ప్రజాపక్షం/గోవిందరావు-పేట:** మండలంలోని పసర పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం పోలీసులు విస్తృత వాహన తనిఖీలు చేపట్టి రోడ్డు భద్రత పై ప్రజల్లో అవగాహన కల్పించారు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకే ఆదేశాలు డీఎస్పీ కిషోర్ సూచనల మేరకు పసర సీఐ దయాకర్ పర్యవేక్షణలో ఎస్‌హెచ్‌ఓ తాజుద్దీన్ ఆధ్వర్యంలో ప్రధాన కూడలి వద్ద విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు ఈ తనిఖీలలో వాహనదారుల నిర్లక్ష్యం ముఖ్యంగా కార్ డ్రైవర్లు సీటు బెల్ట్ లేకుండా డ్రైవింగ్ చేయడం ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా రాష్ డ్రైవింగ్ చేయడం త్రిబుల్ రైడింగ్ చేయడం వంటి ఘటనలు కనిపించాయి కొన్ని సందర్భాల్లో ఎలక్ట్రిక్ స్కూటీలపై ప్రయాణించే వారు కూడా హెల్మెట్ ధరించకుండా నిర్లక్యంగా వ్యవహరిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు మేము దగ్గర్లోనే వెళ్లున్నాం ఇక్కడే స్థానికం వంటి సాకులు చెబుతూ హెల్మెట్ ధరించకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని అధికారులు తెలిపారు ప్రమాదం ఎప్పుడు ఎక్కడ జరుగుతుందో ఎవరూ ఊహించలేరు అలాంటి సమయంలో తలకు తీవ్ర గాయాలు తగిలి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని పోలీసులు హెచ్చరించారు పో లీసులు వాహనదారులకు స్పష్టంగా తెలియజేసిన ముఖ్యవిషయాలు హెల్మెట్ ధరించడం ప్రతి ద్విచక్ర వాహనదారికి తప్పనిసరి కారులో ప్రయాణించే వారు సీటు బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలి త్రిబుల్ రైడింగ్ ప్రాణాలకు ప్రమాదకరం ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత ఈ సందర్భంగా పోలీసులు రోడ్డు భద్రత నియమాలను పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు జరిమానాలు మాత్రమే కాకుండా లైసెన్స్ రద్దు వంటి చర్యలు కూడా తీసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హిందూ ధర్మ సమ్మేళనం



**ప్రజాపోం/ఏటూరునాగారం:** ఏటూరునాగారం మండల కేంద్రం శనివారం సాయంత్రం భక్తిభావంతో ఉప్పొంగింది. హిందూ ధర్మ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన హిందూ ధర్మ సమ్మేళనం అత్యంత వైభవంగా సాగింది. సనాతన ధర్మ పరిరక్షణ, హిందూ సమాజనంలో ఏకాత్మతా భావాన్ని పెంపొందించడమే. లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి వేలాదిగా హిందూ బంధువులు తరలివచ్చారు. సాయంత్రం 6 గంటలకు ఏటూరు నాగారం కేంద్రం లోని చత్రపతి శివాజీ (వై జంక్షన్) వద్ద నుంచి శోభాయాత్ర ప్రారంభమైంది. శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం.కాషాయ జెండాలతో, డప్పు వాయిద్యాల మధ్య యాత్ర ముందుకు సాగింది. ముఖ్య వీదుల గుండా సాగిన ఈ యాత్రలో యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జై శ్రీరామ్ నినాదాలతో ఏటూరునాగారం పూరవీధులు మార్మోగాయి. అయితే, శోభాయాత్ర అనంతరం స్థానిక రామాలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామాలయం ఫంక్షన్ హాల్ ఆవరణలో జరిగిన దర్మ సమ్మేళనంలో కొత్తపల్లి కృష్ణానంద స్వామి, ఆశ్రమ పీఠాదిపతి శ్రీశ్రీశ్రీ కృష్ణానం చరిగి స్వామి ఆశీర్వాద ప్రసంగం చేశారు. గడప లోపలే కులం గడప దాటితే మనమందరం హిందువులం అనే నినాదంతో హిందూ సమాజం ఐక్యంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. స్వదర్మం పట్ల అంకితభావం, సేవాగుణం కలిగి ఉండాలని భక్తులకు స్వామి హితవు పలికారు అంతేకాకుండా, వరంగల్ విభాగ సంపర్క ప్రముఖ్ జూలపల్లి కరుణాకర్, ప్రముఖ న్యాయవాది, రాష్ట్ర సేనిక సమితి జిల్లా కార్యవాహిక సముద్రాల కవిత ముఖ్య వక్తలుగా హాజరై ప్రసంగించారు. జాతీయ సమైక్యతకు హిందువుల ఐకృత ఎంతో అవసరమని వారు పేర్కొన్నారు. సనాతన ధర్మంలోని గొప్పతనాన్ని, సాంస్కృతిక విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి యువతపై ఉందని వివరించారు. సఈ కార్యక్రమంలో హిందూ ధర్మ సమ్మేళన సమితి ప్రతినిధులు, వివిధ హిందూ సంఘాల నాయకులు, అన్ని గ్రామాల నుంచి తరలివచ్చిన హిందూ. బంధువులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఇండియా కూటమి దిష్టిబొమ్మ దహనం

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** పసర గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఇండియా కూటమి దిష్టబొమ్మను దహనం చేశారు జాతీయ రహదారి 163 పై నిర్వహించిన ఈ కార్యక్రమానికి భాజపా మండల అధ్యక్షుడు మార్క సతీష్ అధ్యక్షత వహించారు పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకిస్తూ బిల్లు ఆమోదం పొందకుండా అడ్డుకున్న ప్రతిపక్షాల నేతల పై ఆగ్రహం వ్యక్తం చేశారు నారీ శక్తి వందన్‌లో భాగంగా మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం బిల్లు ప్రవేశపెట్టిందని అయితే ప్రతిపక్షాలు రాజకీయ ప్రయోజనాల కోసం దీనిని అడ్డుకున్నాయని ఆరోపించారు మహిళా సాధికారతకు అడ్డంకులు సృష్టించిన ప్రతిపక్షాల వైఖరిని మహిళా లోకం గమనిస్తోందని రాబోయే రోజుల్లో మహిళలే తగిన సమధానం ఇస్తారని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు టి దేవేందర్ రావు జిల్లా ప్రధాన కార్యదర్శి జాడి వెంకట్ జిల్లా ఉపాధ్యక్షుడు ఏనుగు రవీందర్ రెడ్డి జిల్లా కార్యదర్శి కొత్త సుధాకర్ రెడ్డి నిడుమోలు శ్రీనివాస్ మేరుగు సత్యనారాయణ కర్ర సాంబశివ రెడ్డి గాందర్ల నరేష్ ఏదునూరి రమేష్ వంగాల సోమ్మిరెడ్డి వలుపదాసు రవిశంకర్ నిడుమోలు సాంబయ్య బండి వేణు జవహర్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## చలో ఇందిరా పార్క్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం



**ప్రజాపక్షం/ములుగుః** ప్రయివేట్ పాఠశాలల అధిక ఫీజు దోపిడికి అడ్డుకట్ట వేయాలని, అలాగే రైట్ టు ఎడ్యుకేషన్ చట్టాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 26వ తేదీన హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద ఛలో ఇందిరా పార్క్ పేరుతో భారీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బిసి జేఏసి ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తోటకూరి శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. ప్రస్తుతం ప్రయివేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులు వసూలు చేయడం వలన తల్లిదండ్రులపై తీవ్రమైన ఆర్థికభారం పడుతోందని, చాలా కుటుంబాలు అప్పులు చేసి పిల్లలకు విద్య అందించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని ప్రయివేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే ఆర్‌టిఈ చట్టం ప్రకారం ప్రతి విద్యార్థికి సమాన విద్యా అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం ఏ రాజకీయ పార్టీకి సంబంధించినది కాదని, పూర్తిగా ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్నదని ఆయన స్పష్టం చేశారు. ప్రజా సంఘాలు పెద్దయెత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మల్లంపల్లి మండల సాధన సమితి అధ్యక్షులు గోల్కొండ రాజు, మెరుగు రాజు, ఎండి పాషా, నాయకులు శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ మాలాధారణ వేడుకలు

**ప్రజాపక్షం/గోవిందరావుపేట :** మండలంలో ఉన్న 18 గ్రామాలలో శనివారం నాడు రామ హనుమాన్ మందిరాలలో అనేక మంది భక్తులు 21 రోజుల మాలాధారణ వేసుకున్నారు మండలంలోని గ్రామాలలో మాల వేసుకున్న హనుమాన్ భక్తులు జై హనుమాన్ అనే నినాదాలతో గ్రామాలలో లోని గుళ్ళల్లో హనుమాన్ నామస్మరణ మారుమోగినాది గ్రామాలలో ఎక్కడ చూసినా హనుమాన్ మాల ధరించి హనుమాన్ భక్తులు కాషాయపు బట్టలతో తిరుగుతుంటే గ్రామాలలో ప్రత్యేకమైన రంగు అలుముకొని ఉండడం చూపరుల దృష్ట ఆకర్షిస్తున్నది శనివారం నాడు వేసుకున్న హనుమాన్ భక్తులు21 రోజుల మాలధారణ చేసి హనుమంతుని భక్తి శ్రద్ధలతో పూజించి వచ్చే నెల మే 13 వ తారీకు నాడు వివిధ ప్రదేశాలలో హనుమాన్ భక్తులు మాల విరమణ చేస్తారు ప్రతి రోజు మాల ధరించిన హనుమాన్ భక్తులు నిత్యం హనుమంతుని ధ్యానంలో పూజలు చేస్తూ నిత్యం హనుమాన్ నామస్మరణ చేస్తూనే ఉంటారు పసర రామాలయం నందు పూజారి డింగరి రంగాచార్య ఆధ్వర్యంలో శనివారం ఒక్కరోజే 21 రోజుల మాల ధారణకు గాను సుమారు 35 నుండి 40మంది మాలధారణ చేసినారని అలాగే మండలంలో కూడా అనేకమంది హనుమాన్ భక్తులు శనివారం నాడు మాలాధారణ చేసే ఉంటారని అయన అన్నారు భక్తి శ్రద్ధలతో మాల వేసుకునే వారు 41 రోజు 21 రోజులు లేదా 11 రోజులు మాలధారణ చేసిన భక్తులు భక్తి శ్రద్ధలతో హనుమంతుని పూజిస్తే అనేక విజయాలు చేకూరుతాయని భక్తుల నమ్మకం ఈ కార్యక్రమం లో హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

## దళిత రత్న అవార్డు అందుకున్న నర్సంపేట

ప్రజాపక్షం/నర్సంపేట:భారత రాజ్యాంగా నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా హైదరాబాదులోని రవీంద్రభారతిలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా నర్సంపేట పట్టణ వాసి దళిత ఉద్యమ నేత మైసి శోభన్ బాబుకు దళిత రత్న అవార్డును అందించారు రోజులు రావాలని కుల వివక్షతను కూకటి వేళ్లతో పాతర వేయాలని అహర్నిశలు పనిచేసిన దళిత ఉద్యమ నాయకుడు మైసి శోభన్ బాబుకు అవార్డు రావడం పలువురు సంతోషం వ్యక్తం చేశారు. స్వాతంత్రం సిద్ధించి దెబ్బై సంవత్సరాలు దాటిన కూడా ఇప్పటికి ఇంకా కులవివక్షత పోలేదని అను నిత్యందేశంలో కులం పేరా, మతం పేరా, అకృత్యాలు ఆగడాలు అమానుశాలు జరుగుతున్నాయని అన్నారు. దళితుల రాజ్యం వచ్చేంత వరకు నా పోరాటం కొనసాగుతుందని నాకు అవార్డు ఇచ్చిన అవార్డుకు సహకరించిన మిత్ర బృందానికి దళిత నాయకులు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## నెక్కొండలో వారాంతపు సంత అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాపక్షం/నెక్కొండ:గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సంత ప్రాంగణంలో చేపట్టను న్న అభివృద్ధి పనులకు శనివారం సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ శ్రీకారం చుట్టారు. సంత ప్రాంగణంలో జంగిల్ క్లియరింగ్, అంతర్గత రహదారుల నిర్మాణం, స్థల సమతలీకరణ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ హరిప్రసాద్ మాట్లాడుతూ ఏళ్ల తరబడి సమస్యలతో సతమవుతున్న సంతను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేసి, వ్యాపారులకు అనుకూల వాతావరణం కల్పించడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లావుడ్యా తిరుమల్, జిల్లా కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, పట్టణ అధ్యక్షుడు ఈదునూరు సాయికృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ కొనిజేటి బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు. ఉప సర్పంచ్ సింగం శ్రావణి ప్రశాంత్, గ్రామ కార్యదరిశ దయ్యాల సదానందం, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు హాజరయ్యారు. సంత అభివృద్ధితో స్థానిక వ్యాపారాలకు ఊతం లభిస్తుందని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## యువజన ఉత్సవాలలో విద్యార్థినిల ప్రతిభ

ప్రజాపక్షం/ నర్సంపేట : కాకతీయ విశ్వవిద్యాలయంలో శుక్రవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో యూనివర్సిటీ స్థాయిలో నిర్వహించిన ఉత్సవాలలో బాలాజీ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలు అత్యంత ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ మోర్తాల రామ్ రాజ్ తెలిపారు. గంధం భవ్య శ్రీ ఫోటో ఎగ్జిబిషన్ విభాగంలో ప్రథమ బహుమతి, యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఈసం నారాయణ చేతులు మీదుగా బహుమతి అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్, శేష, మధు తో పాటు విద్యార్థినిలు పాల్గొన్నారు

# ఫెడరల్ స్ఫూర్తిని దెబ్బతీస్తున్న మోదీ ప్రభుత్వం

ప్రజాపక్షం/ వరంగల్ : మోదీ నియంతృత్వ విధానాలకు వ్యతిరేకంగా ఎంసిపిఐ(యు) నిరసన ప్రదర్శన దేశ సమైక్యత సమగ్రతను దెబ్బతీసే విధంగా రాజ్యాంగ సవరణలకు మోదీ ప్రభుత్వం పాల్పడుతున్నదని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి ఆందోళన వ్యక్తం చేశారు. భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య)ఎంసిపిఐ(యు) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 31 వ రాజ్యాంగ సవరణ పేరుతో దేశ సమైక్యత సమగ్రతను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్న కేంద్ర మోదీ ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ 33 శాతం మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వరంగల్ పార్టీ ఆఫీసు నుంచి హెడ్ పోస్ట్ ఆఫీస్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించి ఆందోళన చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్యఅతిథిగా ఆయన హాజరైన మాట్లాడుతూ దేశంలోని మోదీ ప్రభుత్వం భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసి దేశ సమైక్యత సమగ్రతను విచ్చిన్నం చేసేందుకు దొడ్డి దారిన



ప్రయత్నిస్తున్నదని, ఈ క్రమంలోనే అశాస్త్రీయ పద్ధతిలో డిలిమిటేషన్ చేపట్టేందుకు 31వ రాజ్యాంగ సవరణకు తెరలేపిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి ఎన్ రెడ్డి హంసారెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, నగర కార్యదర్శి మాలోత్ సాగర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కర్ర రాజిరెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముక్కెర రామస్వామి, చుంచు జగదీశ్వర్, జిల్లా నగర నాయకులు మహమ్మద్ మహబూబ్ పాష, ఎగ్గని మల్లికార్జున్, చీపురు ఓదెలు, మాలి ప్రభాకర్, అప్పనపురి నర్సయ్యబాబు, రామస్వామి, జట్టి రాజు, అడపా యాదగిరి పాల్గొన్నారు.

# రైతుల కన్నీళ్లు...అధికారుల నిర్లక్ష్యం



ప్రజాపక్షం/నెక్కొండ:మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు వ్యవహారం రోజు రోజుకు సంక్షోభంగా మారుతోంది. రైతుల చెమట చిందించిన పంట కొనుగోలుకు ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యం వలన వేలాది మంది రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితిపై పంచాయతీరాజ్ ట్రిబ్యునల్ సభ్యుడు, మాజీ ఎంపిపి గటిక అజయ్‌కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మార్కెట్ యార్డు ద్వారా రైతులు తీసుకొచ్చిన మొక్కజొన్నను సకాలంలో కొనుగోలు చేయకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. మార్కెట్ యార్డులో దాదాపు 80వేల మొక్కజొన్న బస్తాలు పేరుకుపోయి కిలోమీటర్ల మేర ట్రాక్టర్లు రోడ్లపై నిలిచిపోయిన దృశ్యం రైతుల దుస్థితిని స్పష్టంగా చూపుతోందన్నారు. రోజు ధర్నాలు చేస్తూ తమ సమస్యలను వ్యక్తం చేస్తున్న అధికారుల్లో స్పందన కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్‌పై అవగాహన ఉన్న వారిని తిరిగి నియమించాలని, కొనుగోలు ప్రక్రియ పూర్తయ్యే వరకు బాధ్యతాయుతంగా పని చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయకపోతే రైతులు రోడ్డెక్కి ఆందోళనలు మరింత ఉధృతం చేస్తారని ఆయన హెచ్చరించారు. రైతుల కష్టానికి తగిన విలువలు చెల్లించేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత పాలకవర్గంపై ప్రభుత్వం అధికారులపై ఉందని ఆయన గుర్తు చేశారు.

# భద్రకాళీ ఆలయాన్ని సందర్శించిన శ్రీశ్రీ కమలానంద భారతి స్వామి

ప్రజాపక్షం/ఖిలా వరంగల్:వరంగల్ మహనగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని శుక్రవారం గన్నవరం శ్రీ భువనేశ్వరి పీఠాధిపతులు శ్రీశ్రీ కమలానంద భారతి స్వామికి ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త, చైర్మన్ డాక్టర్ బి శివసుబ్రహ్మణ్యమ్ ధర్మకర్తలు మోతుకూరి మయూరి రామేశ్వర్‌రావు, అనంతుల శ్రీనివాస్, ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషులు పూర్ణకుంభం, మంగళవాయిద్యాలు, వేదస్వస్తితో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కమలానంద భారతి స్వామి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ మహమండపంలో స్వామివారు భక్తులకు తమ అనుగ్రహ భాషణం అందిస్తూ యావద్భారత దేశానికి ఏకశిలా నగరం తమానికమని విద్యారణ్యులు జన్మించిన ఈ నేలపై జన్మించడం వరంగల్ ప్రజల భాగ్యమని ప్రపంచానికి నాగరికత నేర్పిన భారత దేశానికి ఆయువుపట్టని తెలుపుతూ విదేశీయుల పాలనలో పేరు మార్చబడిన నగరాలని తమ



తమ నగరముల పూర్వ నామాలను పునరుద్ధరించుకుంటున్నాయని అలాగే వరంగల్ నగరాన్ని ఏకశిలా నగరంగా పేరు మార్చడానికి ప్రజలు నడుం బిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానార్చకులు భద్రకాళి శేషు, ధర్మకర్తలు గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, పాలడుగుల ఆంజనేయులు, పర్యవేక్షకులు క్రాంతి కుమార్, కాంగ్రెస్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, ఆలయాన్ని సందర్శించే భక్తుల నిమిత్తం దేవాలయ ప్రాంగణంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు.

# మక్కల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

ప్రజాపక్షం/ నర్సంపేట: మక్కల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి మండల నాయకుడు, మాజి సర్పంచ్ తుత్తురు రమేష్ అన్నారు. నర్సంపేట మండలంలోని జిజిఆర్ పల్లి బిఆర్ఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మక్కలు ఆరబోసిన రైతుల కల్లాలను శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గురిజాలలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో కెసిఆర్ ప్రభుత్వంలో మక్కల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి గురిజాల తో పాటు సొసైటీ పరిధిలో ఉన్న అన్ని గ్రామాల రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మక్కలు కొనుగోలు చేసి రైతులను గత కేసీఆర్ ప్రభుత్వం ఆదుకున్నదన్నారు. గతంలో జిజిఆర్‌పల్లి గ్రామంలో రైతులకు ఇబ్బంది ఉండకుండా లారీలను తీసుకువచ్చి గ్రామంలోనే మక్కలు కెసిఆర్ ప్రభుత్వం కొనుగోలు చేసిందని గుర్తు చేశారు. ప్రస్తుతం గురిజాల సొసైటీ పరిధిలోని గ్రామాలలో రైతులు చాలామంది మక్కలు సాగు చేశారని కొనుగోలు కేంద్రం లేక రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి గురిజాల సొసైటీ పరిధిలో మక్కల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి



రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి, న్యాయవాది మోటూరి రవి, మాజీ ఎంపిటిసి బండారి రమేష్, మండల నాయకులు కత్తుల కుమారస్వామి, యాదవ సంఘం అధ్యక్షుడు తుత్తురు సాంబయ్య, మిట్టపల్లి రాజు, ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు పత్రి కుమారస్వామి, పిఎసిఎస్ డైరెక్టర్ కత్తుల వెంకటేశ్వర్లు, శీలం కట్టయ్య, బానోత్ జై కుమార్, తుత్తురు గోపాల్, మూలం ఐలయ్య, పురాణి నర్సయ్య, కర్జల కుమారస్వామి, గాలి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉమెన్స్ లీడర్ షిప్ నేషనల్ అవార్డు అందుకోనున్న సర్పంచ్

ప్రజాపక్షం/రేగొండ:రేగొండ మండలం బాగిర్తిపేట గ్రామానికి చెందిన మహిళా సర్పంచ్ పెరమండ్ల శ్రీలత తిరుపతి గౌడ్ ఈ నెల 19న ఉమెన్స్ లీడర్ షిప్ నేషనల్ అవార్డు బహుజన సాహిత్య అకాడమీ(బిఎస్ఏ) వారిచే అందుకోనున్నారు. బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతి ఏటా అందించే అవార్డుల్లో భాగంగా బాగిర్తిపేట సర్పంచ్ పెరమాండ్ల శ్రీలత బెస్ట్ నేషనల్ ఉమెన్స్ షిప్ అవార్డుకు ఎంపిక కాగా ఇటీవల బిఎస్ఏ వ్యవస్థాపక అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా ఎంపికైనట్లు ఆహ్వాన పత్రాన్ని అందుకోనున్నట్లు జిల్లా అధ్యక్షులు తాటికంటి ఐలయ్య తెలిపారు. మహిళా సర్పంచ్ శ్రీలత గ్రామంలో మహిళల సమస్యల పట్ల స్పందించడం, సేవా కార్యక్రమాలు చేయడ వంటివి కలిగి ఉండి ప్రజాసేవకు ముందుకు వచ్చి సర్పంచ్‌గా శ్రీలత గెలవడంతో ఆమె ప్రతిభను గుర్తించి బెస్ట్ ఉమెన్స్ షిప్ నేషనల్ అవార్డుకు ఎంపికయ్యారన్నారు. ఈ మేరకు శ్రీలత తిరుపతి గౌడ్‌ను హైదరాబాద్‌లో 19న జరిగే కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొనే కార్యక్రమంలో సన్మానించడంతో పాటు బెస్ట్ ఉమెన్స్ షిప్ నేషనల్ అవార్డును సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా అందుకుంటారని ఐలయ్య పేర్కొన్నారు. అవార్డు అందుకోబోతున్న సందర్భంగా సర్పంచ్ శ్రీలత తిరుపతి గౌడ్ మాట్లాడుతూ పదవి రాకముందే మహిళల సమస్యల పట్ల స్పందించడం గుర్తింపుగా అవార్డు రావడం సంతోషంగా ఉందని, ప్రజా ప్రతినిధిగా గ్రామాన్ని అభివృద్ధి చేయడంతో పాటు మహిళల సమస్యల సాధనకు తన వంతు కృషి తప్పకుండా ఉంటుందని సర్పంచ్ శ్రీలత తిరుపతి గౌడ్ పేర్కొన్నారు.

## జనగణన ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

ప్రజాపక్షం/రాయపర్తి:జనగణన ప్రక్రియను ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్వహించాలని అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జనగణన 2027 సర్వే చేపట్టడం గురించి ఎన్యూమరేటర్ల శిక్షణ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ ఎన్యూమరేటర్లు వారికి కేటాయించిన బ్లాక్ పరిధిలో ప్రతి ఇంటిని, ఇన్స్టిట్యూషన్స్‌ను పరిశీలించి జనగణన నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. జనగణనను దేశానికి చేస్తున్న సేవ మాదిరిగా పరిగణించి ఓపికతో, సహనంతో ప్రతి ఒక్కరిని జన గణనలోకి చేర్చే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారిని టి సుమ, మండల తహసీల్దార్ ఎం శ్రీనివాస్, ఎంపిడిఓ జి కిషన్ నాయక్, ఎంఈవో శ్రీనివాస్, పాఠశాల హెడ్‌మాస్టర్, జి కృష్ణమూర్తి, ఆర్ఐ చంద్రమోహన్, ఎంపిఎస్ఓ కళ్యాణ్, టెక్నికల్ అసిస్టెంట్ సభా అమరిన్, ఫీల్డ్ ట్రైనర్స్ రమేష్, సురేష్ బాబు, జిపిఓ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## నగరాల్లో మిద్దె తోటలు పచ్చదనానికి ఆరోగ్యానికి దారి

ప్రజాపక్షం/ఖిలా వరంగల్:నగరంలో మిద్దె తోటల(టెర్రస్ గార్డెనింగ్) పెంపకాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని నగర మేయర్ గుండు సుధారాణి పేర్కొన్నారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో, సిడిఎంఏ ఆదేశాల మేరకు పట్టణ ప్రాంతాల్లో మిద్దె తోట పెంపకంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మేయర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పట్టణీకరణ విస్తరణలో వాతావరణ కాలుష్యం పెరుగుతున్న నేపథ్యంలో దాన్ని తగ్గించేందుకు టెర్రస్ గార్డెనింగ్‌ను విస్తృతంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. మిద్దె తోటల పెంపకం వల్ల ఆక్సిజన్ స్థాయిలు పెరగడంతో పాటు కార్బన్ మోనాక్సైడ్ వంటి హానికర వాయువులు నియంత్రణలోకి వస్తాయని తెలిపారు. ఇంటి మిద్దెపై సహజ పద్ధతుల్లో ఆకుకూరలు, కూరగాయలు సాగు చేసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన ఆహారం అందుబాటులోకి వస్తుందని, శుద్ధమైన గాలి లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టెర్రస్ గార్డెన్ నోడల్ అధికారి హేమలత, రాష్ట్ర అర్బన్ ఫార్మింగ్ హార్టికల్చర్ అధికారి మంగ, సిఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, సిహెచ్ఓ రమేష్, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, హెచ్ఓ లక్ష్మారెడ్డి, రిటైర్డ్ ఎఫ్ఆర్ఓ పురుషోత్తం, సానిటరీ సూపర్‌వైజర్లు భాస్కర్, గోల్కొండ శ్రీనివాస్, నరేందర్, టెర్రస్ గార్డెన్ నిర్వాహకులు, ఔత్సాహికులు, తదితరులు పాల్గొన్నారు.

## కోఆప్షన్ సభ్యుల ఎన్నికకు నామినేషన్లు దాఖలు

**ప్రజాపక్షం/మెదక్ :** మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక కోసం కాంగ్రెస్ పార్టీ నేతలు శనివారం మెదక్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి నామినేషన్ పత్రాలను అందజేశారు. మెదక్ బల్దియాలో ముగ్గురు కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక కోసం కమిషనర్ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు రాగి వనజ, , మున్సిపల్ చైర్ పర్సన్ రాధిక భూపతి రాజ్, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, పట్టణ అధ్యక్షులు గంగాధర్, కౌన్సిలర్ మ న్సూర్ అహ్మద్, నాయకులు బుజ్జ పవన్, భూ పతి రాజు, ఉమర్ లతో కలిసి కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి నామినేషన్ పత్రాలను అందజేశారు.

## ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం సమయం వృథా చేస్తుంది

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పేరుతో హడావిడి తప్ప ప్రజలకు ఓరుగబెట్టిందేమీ లేదని బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు సాయికుమార్ ఆరోపించారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు లో ముఖ్యమైన ఆరు గ్యారంటీలలో ఉచిత బస్సు, తప్ప మిగతా హామీలను ఇప్పటివరకు పూర్తిగా నెరవేర్చలేదని ఆరోపించారు. ప్రజా పాలన 99 రోజుల కార్యక్రమం ప్రజల సమయాన్ని వృథా చేయడం తప్ప ప్రజలకు ఏమి చేసింది లేదని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో ప్రభుత్వం ప్రజలను మోసపూరిత వాగ్దానాలు ఇచ్చి ప్రజలను మభ్యపెడుతూ రెండున్నర సంవత్సరాలు గడిపేందని వెంటనే ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చాలని లేనియెడల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని పేర్కొన్నారు.

## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేమని బిజెపి నాయకులు

**ప్రజాపక్షం/మనోహరాబాద్:**పార్లమెంట్ సమావేశంలో నారీ శక్తి మహిళా బిల్లును కాంగ్రెస్ పార్టీ పడుకోవడాన్ని నిరసిస్తూ శనివారం మండల కేంద్రమైన మనోహరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర బిజెపి నాయకులు నత్తి మల్లేష్ ముదిరాజ్, మండల అధ్యక్షులు బక్క వెంకటేష్ గౌడ్ లు స్థానిక బిజెపి నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ,రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ప్రధాని నరేంద్ర మో డీ 33 రిజర్వేషన్లతో మహిళా నేతృత్వంలో అ భివృద్ధికి బాటలు వేస్తుంటే కాంగ్రెస్, ఇండి కూ టమి కుట్రపూరితంగా దానిని అడ్డుకొని తమ మహిళా వ్యతిరేకతను బట్టబయలు చేసుకున్నాయని పేర్కొన్నారు. ఈ బిల్లును నిలిపివేయడం యావత్ మహిళా లోకానికి వారి హక్కులకు జ రిగిన ఘోర అవమానమని,రానున్న ఎన్నికల్లో మహిళలందరూ కలిసి కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు కమ్మరి నరేంద ర్ చారి, బూత్ కమిటీ అధ్యక్షులు చిట్టి రాజు ముదిరాజ్, రితీష్ ముదిరాజ్, కాళ్లకల్ గ్రామ అధ్యక్షులు కొత్తూరు మల్లేష్ ముదిరాజ్, సీనియర్ నాయకులు రచ్చ శ్రీకాంత్, ఎర్ర కృష్ణ, సోషల్ మీడియా కన్వీనర్ మంచి గిరీష్ పాల్గొన్నారు.

## 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడం ప్రజాస్వామ్య విజయమే



**ప్రజాపక్షం/ నర్సంపేట :** 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడాన్ని స్వాగతిస్తూ, దీనిని ప్రజాస్వామ్య శక్తుల విజయంగా అభివర్ణించొచని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య ( ఏఐఎఫ్‌డిడబ్ల్యూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల రాగసుధ అన్నారు. నర్సంపేట పట్టణంలోని మార్క్స్ కాలనీలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య (ఏఐఎఫ్‌డిడబ్ల్యూ) ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా కమిటి సభ్యురాలు జన్ను విజయ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల రాగసుధ మాట్లాడుతూ మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బిల్లు, వాస్తవానికి మహిళల సాధికారత కోసం కాకుండా రాజకీయ ప్రయోజనాల కోసం రూపొందించబడిందని, ముఖ్యంగా ఈ బిల్లును డిలిమిటేషన్ ప్రక్రియతో అనుసంధానం చేయడం ద్వారా మహిళల హక్కులను అమలు చేయడంలో అనవసరమైన ఆలస్యం సృష్టించబడిందన్నారు. ఈ బిల్లు వీగిపోవడం ద్వారా కేంద్ర ప్రభుత్వ ద్వంద్వ వైఖరి, మహిళల పేరుతో చేస్తున్న రాజకీయ ఎత్తుగడలు బహిర్గతమయ్యాయని, మహిళల హక్కులను నిజంగా అమలు చేయాలనే సంకల్పం ప్రభుత్వానికి లేకపోవడం స్పష్టమైందన్నారు. దేశంలో మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు హింస, అసమానతలు, ఆర్థిక కష్టాలు, రోజురోజుకీ పెరుగుతున్నాయని, ఇలాంటి సమయంలో మహిళలకు తక్షణ రాజకీయ ప్రతినిధిత్వం అవసరం.లేని పక్షంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య (ఏఐఎఫ్‌డిడబ్ల్యూ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళను సమీకరించి ఆందోళన, పోరాటలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యురాలు మైదం పద్మ, గణిపాక బిందు, బెజ్జంకి పుష్ప, కాకి కోమల, పిట్టల పద్మ, లక్ష్మి , శారద పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుండి గజవెల్లి ప్రసాద్ సస్పెండ్



**ప్రజాపక్షం/రాయపరి:**మండలంలోని తిరుమలాయపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు గజవెల్లి ప్రసాద్‌ను బిఆర్ఎస్ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు దొకుడు దేవేందర్ తెలిపారు. శనివారం మండలంలోని మైలారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతూ, గ్రామ కార్యకర్తల నుండి డబ్బులను అప్పుగా తీసుకొని మోసాలు చేస్తూ పార్టీని అప్రతిష్ట పాలు చేస్తున్న తనను పార్టీ నుండి పార్టీ సభ్యత్వం నుండి సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, గుడి యుగంధర్ రెడ్డి, వర్షపాక యాకయ్య, గజవెల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల్ని సురక్షితంగా గమ్యం చేర్చాలి




ప్రజాపక్షం/పాపన్నపేట:రోడ్డు భద్రత నియమాలు పాటించి ,పాఠశాల విద్యార్థులను సురక్షితంగా గమ్యం చేర్చాలని పాపన్నపేట ఎస్సై సారా శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మండల కేంద్రమైన పాపన్నపేటలోని శ్రీవిద్య పాఠశాలలో రోడ్డు భద్రత వారోత్సవాలు భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక లో భాగంగా అరైవ్ అలీవ్ కార్యక్రమం ద్వారా బస్సు డ్రైవర్లు, పాఠశాల సిబ్బందికి భద్రత, నియమాలు, నిబంధనల పై అవగాహన కల్పించారు. వాహనాలకు సంబంధించిన పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు బస్సు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఫుట్ పాత్ ప్రయాణం చేయకుండా ఎంట్రీ డోర్ మూసిన తర్వాతే బస్సు కదిలించాలన్నారు. పిల్లలు బస్సు దిగిన తర్వాత బస్సు అటెండర్లు జాగ్రత్తగా రోడ్డు క్రాస్ చేయించాలన్నారు. రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని ప్రతి వాహన దారుడు ప్రతి పౌరుడు బాధ్యతగావ్యవహరించినప్పుడే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ గుప్తా, కరస్పాండెంట్ నిరలాక్షప్ప, సుమన్ తో పాటు బస్సు డ్రైవర్లు, బస్ హెల్పర్స్, పాఠశాల, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలపై అవగాహన సదస్సు



**ప్రజాపక్షం/కౌడిపల్లి:**ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని చిన్నపాటి పొరపాట్లతో రోడ్డు ప్రమాదాల వల్ల కుటుంబం రోడ్డున పడుతుందని రోడ్డు నియమాలు పాటిస్తే ప్రతి ఒక్కరు సురక్షితంగా ఉంటారని మెదక్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని రైలాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ కురుమ స్వప్న షేకులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఆరైవ్ అలైవ్ కార్యక్రమం స్థానిక ఎస్సై అమర్ ఆధ్వర్యంలో నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి సమక్షంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు హాజరయ్యారు. ముందుగా రైలాపూర్ గేటు నుండి గ్రామస్తులు యువకులు భారీగా ప్లకార్డులు చేతబట్టి బైక్ ర్యాలీ నిర్వహించారు. సభా ప్రాంగణం వద్ద ఏర్పాటుచేసిన ఎల్ఈడి ద్వారా గ్రామస్తులకు రోడ్డు భద్రతపై తీసుకోవలసిన జాగ్రత్తలను సన్నివేశం రూపంలో చూయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామ సర్పంచ్ స్వప్న షేకులు ఎంపీడీవో శ్రీనివాస్ ఉప సర్పంచ్ సంతోష్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలన్నారు గ్రామస్తులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దన్నారు మెదక్ ఎస్పీ శ్రీనివాసరావు జిల్లాకు రావడంతో రోడ్డు ప్రమాదాలపై అవగాహన సదస్సులు నిర్వహించి ప్రమాదన సంఖ్య తగ్గించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కృష్ణ, ఎంపీడీవో శ్రీనివాస్, సిడిపిఓ హిమా భార్గవి, ఉప సర్పంచ్ సంతోష్, గ్రామ వార్డు సభ్యులు యువజన సంఘాల సభ్యులు గ్రామస్తులు మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ బాదావత్ సూర్య

**ప్రజాపక్షం/నెక్కొండ:**నెక్కొండ మండలం పిట్టకాల బోర్డు గ్రామ పంచాయతీ కార్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని గ్రామ సర్పంచ్ బాదావత్ సూర్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో పెరుగుతున్న తీవ్ర ఉష్ణోగ్రతల కారణంగా ఇబ్బందులు పడుతున్న ప్రజలకు చల్లని తాగునీరు అందించడం ద్వారా దాహార్తిని తీరుస్తుందని పేర్కొన్నారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఇలాంటి సేవలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాంబరాజు, ఉప సర్పంచ్ బాదవత్ రాము, బానోతు వీరన్న(చిన్న), వార్డు సభ్యులు బానోత కిరణ్, ధర్మేందర్, నెహ్రూ బాదావత్ బిచ్చు, రాజు, వెంకన్న, రత్న, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ గేట్ ఎంట్రీ రిజిస్టర్‌లో నమోదుచేసుకోవాలి

**ప్రజాపక్షం/ నర్సంపేట:** నర్సంపేట వ్యవసాయ మార్కెట్ గేట్ ఎంట్రీ రిజిస్టర్ నందు నమోదు చేసుకున్న తరువాత మాత్రమే మార్కెట్ యార్డులోకి మక్కలను అనుమతించబడుతాయని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ ఒక ప్రకనటలో పేర్కొన్నారు. ఈనెల 20 నుండి మొక్కజొన్నలు, ఇతర వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్ యార్డ్ గేటు వద్ద గల గేట్ ఎంట్రీ రిజిస్టర్ నందు నమోదు చేసుకున్న తరువాత మాత్రమే మార్కెట్ యార్డులోకి అనుమతించబడును మొక్కజొన్నలు, ఇతర వ్యవసాయ ఉత్పత్తులు ఉదయం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు మాత్రమే అనుమతించబడును, కావున సమస్త రైతు సోదరులు, వ్యాపారస్తులు పైన తెలిపిన సమయము పాటించి మార్కెట్ కమిటీకి సహకరించాలని కోరారు.

## రైతులు రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలి

**ప్రజాపక్షం/మనోహరాబాద్:**రైతులు సాగు పంటలలో రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలని మండల వ్యవసాయ అధికారి ప్రవంతి అన్నారు. మనోహరాబాద్ మండలంలోని కోనాయిపల్లి గ్రామంలో శనివారం సాగు పంటలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నేల ఆరోగ్యాన్ని కాపాడేందుకు రైతులు సాంప్రదాయ పద్ధతులు పాటించాలని,ఆధునిక సాగు విధానాలపై దృష్టి సారించాలని కోరారు. రసాయన ఎరువుల వినియోగం వల్ల పంట పూర్తిగా దెబ్బ తినే అవకాశం ఉంటుందని అన్నారు. పంట జీవన దశలు, తెగుళ్లు, పురుగుల నివారణ పోషక లోపాల అంశాలపై రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## బహిరన్ దిబ్బలో ఆరోగ్య శిబిరం



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:**ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల లో భాగంగా శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుల ఆధ్వర్యంలో బహిరందిబ్బ గ్రామంలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. వారు మాట్లాడుతూ, ఎండాకాలంలో వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రోగులకు సూచనలు తెలిపారు. ఈ ఆరోగ్య శిబిరంలో ఎన్‌సిడి, బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించి టిబి అనుమానిత వ్యక్తులకు తెమడ పరీక్షల కొరకు తగిన కప్ ఇవ్వడం, జాతీయ కిటక జనీత వ్యాధుల గురించి ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించి దోమల నియంత్రణ గురించి తీసుకోవలసిన చర్యలు వాటి ప్రాముఖ్యత, ఎండాకాలం వాదాదెబ్బ నుండి తీసుకోవలసిన జాగ్రత్తలు తెలిపారు. రోగులకు తగిన మందులు ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వీరప్ప స్థానిక వైద్య సిబ్బంది MLHP లు డాక్టర్ సుదర్శన్, సంధ్యారాణి, నిర్మల, సిబ్బంది, అంగన్వాడీ టీచర్ లు ఆశలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



ప్రజాపక్షం/నిజాంపేట్ : నిజాంపేట మండల కేంద్రానికి చెందిన మంగళి రాజేశ్వరి 12 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శనివారం బాధితురాలికి గ్రామ సర్పంచ్ నరేందర్ చేతుల మీదుగా అందించడం జరిగింది. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుకు సహకరించిన మెదక్ ఎంపీ రఘు నందన్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బాబు, మంగళి రాజు ఉన్నారు.

## అత్యవసరం ఉంటేనే బయటికి రావాలి తాసిల్దార్ దత్తురెడ్డి

ప్రజాపక్షం/రేగోడు: మెదక్ జిల్లాలో రేగోడ్ శని వారం ప్రజలకు అత్యధికంగా ఉష్ణోగ్రత ఉందని అన్నారు అత్యవసరం ఉంటేనే ప్రజలు బయటకు రావాలని అన్నారు అత్యవసరం ఉంటే వడదెబ్బ తలగకుండా తలకు తెల్ల టవల్ ధరించుకొని గొడుగు సీసాలో నీరు తెల్లని దుస్తులు ధరించుకొ నిబయటకు రావాలని సూచించారు

## ఘనంగా భక్తాంజనేయస్వామి 5వ వార్షికోత్సవ వేడుకలు



ప్రజాపక్షం/శివ్వంపేట : మండలంలోని పిల్లుట్ల గ్రామ శివారులో శ్రీప్రసన్నాంజనేయస్వామి 5వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినట్టు ఆలయ కమిటి చైర్మన్ పిల్లి శివకుమార్ తెలిపారు. పిల్లుట్ల ఆలయ కమిటి ఆధ్వర్యంలో శనివారం ఉదయం గ్రామ పురోహితుడు శాస్త్రుల చెంది ప్రసాద్ చందనోత్సవం, అభిషేక అర్చనలు ప్రత్యేక పూజలు, హనుమాన్ చాలిసా పారాయణం నిర్వహించారు. ఆలయ కమిటి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుర్ర మురలీగౌడ్, మాజీ స ర్పంచ్ పెద్దపులి రవి, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి బండారి గంగాధర్, బేస్త కిష్టయ్య, మంగళప ర్తి భిక్షపతి, గుల్లయ్యగారి రవి, తలారి హనుమంతు, అశోక్, పెద్ద పులి శంకర్, గాండ్ల నరేందర్, ఆలయ కమిటి సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడి లో సామూహిక సీమంతలు

ప్రజాపక్షం/నిజాంపేట్ : నిజాంపేట మండల కేంద్రంలోని అంగన్‌వాడి కేంద్రంలో శనివారం గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ చలిమేటి నరేందర్ హాజరై గర్భిణీ స్త్రీలకు చీర గాజులు పండ్లను అందించారు. చిన్నపిల్లలకు మంచి పోషకాలతో కూడిన పౌష్టికారాన్ని అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బాబు, వార్డు సభ్యురాలు నజీమా, అంగన్‌వాడి టీచర్ అరణ ఉన్నారు.

# ఇది తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవం పై దాడి



ప్రజాపక్షం/వెల్దుర్తి:తెలంగాణ ఏర్పాటు తీరుపై బిజెపి ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలను మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. తెలంగాణ ఆవిర్భావాన్ని భారత్ పాకిస్తాన్ విభజనతో పోలుస్తూ పార్లమెంట్లో అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి ఎంపీ తేజ శ్రీ సూర్య పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు వందలాది మంది అమరుల బలిదానాలు తెలంగాణ ప్రజల అలుపెరుగని పోరాటంతో తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని వారన్నారు. గొప్ప ఉద్యమ ఫలితంగా ఏర్పడిన తెలంగాణను పాకిస్తాన్ విభజనతో పోల్చడం దుర్మార్గమని వారు ధ్వజమెత్తారు రాష్ట్రం రాకముందు అవమానించిన బిజెపి నాయకులు రాష్ట్రం సిద్ధించాక కూడా తమ ధోరణి మార్చుకోకపోవడం దురదృష్టకరమని వారు పేర్కొన్నారు. ఇది కేవలం రాజకీయ విమర్శ మాత్రమే కాదని నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం పై జరిగిన దాడిగా ఆయన పేర్కొన్నారు. నాడు పార్లమెంటు తలుపులు మూసి రాష్ట్రము ఇచ్చారని ప్రధాని నరేంద్ర మోడీ అంటే నేడు ఒక ఎంపీ ఏకంగా దేశ విభజనతో పోల్చడం సిగ్గుచేటని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ఎవరు అందోళన చెందవద్దు



ప్రజాపక్షం/ రాంచంద్రాపురం : ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా అమీన్పూర్ లో ఏర్పాటు చేయదలచిన సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ఎస్టీపీ) ను తరలించడం ,రద్దు చేయడం జరుగుతుందని ప్రజలు ఎవరు అందోళన చెందాల్సిన అవసరం లేదని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శనివారం నాడు అమీన్పూర్ డివిజన్ పరిధిలోని 993 సర్వే నెంబర్లో టీపి ఏర్పాటు చేయనున్న స్థలంలో శనివారం ఆయా కాలనీల ప్రజలతో ఎమ్మెల్యే జీఎంఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్పూర్ పరిధిలోని మురుగు నీటి జలాలను శుద్ధి చేయాలన్న లక్ష్యంతో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో ఎస్టీపీ ప్లాంటు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈ ప్లాంట్ ఏర్పాటు ద్వారా తమకు అనారోగ్య సమస్యల తలెత్తుతాయని స్థానిక కాలనీల ప్రజల నుండి పెద్ద ఎత్తున అభ్యంతరాలు తలెత్తున్న నేపథ్యంలో మెజార్టీ ప్రజలు స్థానిక మాజీ ప్రజా ప్రతినిదుల అభిప్రాయానికి అనుగుణంగా ఎస్టీపిని తరలించడం ,రద్దు చేసేందుకు ప్రభుత్వంతో చర్చించనున్నట్లు తెలిపారు. అవసరమైన పక్షంలో ముఖ్యమంత్రి దృష్టికి సైతం తీసుకుని వెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోను అమీన్పూర్ లో ఎస్టీపిని ఏర్పాటు చేయడం జరగదని స్పష్టం చేశారు. అత్యంత అవసరమైతే ప్రత్యేక పైపులైను ఏర్పాటు చేసి నక్కవాగు లోకి తరలించడం జరుగుతుందని తెలిపారు. పనులను వెంటనే నిలిపివేయాలని సంబంధిత అధికారులను ,కాంట్రాక్టర్‌ను అదేశించారు ప్లాంట్ ఏర్పాటుపై రాజకీయాలు చేయడం మానుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ,మాజీ ఎంపిపి దేవానందం, మాజీ జెడ్పిటీసీ సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, అమీన్పూర్ డిప్యూటీ కమీషనర్ ప్రదీప్ కుమార్, జలమండలి సిజిఎం పద్మజ జి.ఎ. సుబ్బారాయుడు ,మాజీ ప్రజాప్రతినిధులు ఆయా కాలనీల ప్రజలు పాల్గొన్నారు.

# పాణాలను రక్షించుకోండి

### వాహనదారులకు పోలీసుల వినూత్న ప్రచారం



ప్రజాపక్షం/నర్సాపూర్:ద్విచక్ర వాహనదారులకు చేతులెత్తి నమస్కరించి చెబుతున్న హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని నర్సాపూర్ ఎస్సై 2 కే జగన్నాథం ద్విచక్ర వాహనదారులను వేడుకున్నారు. శనివారం నర్సాపూర్ లో రోడ్డు భద్రతల కార్యక్రమం లో భాగంగా పోలీసులు వినూత్న ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్రతి ద్విచక్ర వాహనదారులకు గులాబీ పువ్వులు అందించి, శాలువాలతో సన్మానించి వాహనదారులకు రోడ్డు భద్రత చర్యలపై రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వాహనదారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రతి ద్విచక్ర వాహనాదారుడు వాహనం నడిపే ముందు హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని ప్రాణాలను రక్షించుకోవాలని సూచించారు. మీ వెనకాల మీ కుటుంబ సభ్యులు ఉన్నారని ఒకసారి గుర్తుపెట్టుకుని ప్రయాణం చేయాలని తెలియజేశారు. ప్రతి వాహనదారుడికి గులాబీ పువ్వు శాలువాలతో సన్మానించి వినూత్న ప్రచారం చేయడం వాహనదారులను ఎంతో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఎస్సై రంజిత్ కుమార్ రెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులున్నారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో నిండు ప్రాణంబలి

ప్రజాపక్షం/ కొండాపూర్ : విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో కొండాపూర్ మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో పెయింటింగ్ పని చేస్తున్నటువంటి జమాల్ అనే యువకుడు కరెంట్ షాక్ తో మృతి చెందాడని గొల్లపల్లి గ్రామస్థులు ఆవేదన వ్యక్త చేశారు. గొల్లపల్లి గ్రామంలో విద్యుత్ స్థంబాలు ఇండ్ల మధ్యలో ఉండటంతో విద్యుత్ వైర్లు ఇండ్లపై నుండి ఉన్నాయి. సంవత్సర కాలంలోనే గ్రామంలో విద్యుత్ వైర్లు తగిలి నలుగురు మృత్యువాత పడ్డారు. ఇటీవల కాలంలో పొలం పనులకు కావలసిన పైపులను తమ ఇంటిపైన పడుతున్న సందర్భంలో చాకలి మాణయ్య అతని కుమారుడు హరి విద్యుత్ తగిలి అక్కడిక్కడే మృతి చెందారు. ఈ విషయాన్ని గొల్లపల్లి గ్రామస్థులు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కొద్దిరోజులకు విద్యుత్ అధికారులు గొల్లపల్లి గ్రామానికి వచ్చి మృతుని కుటుంబానికి పరామర్శించి గ్రామంలో ప్రమాదాలకు దారితీస్తున్న విద్యుత్ స్థంబాలను వైర్లను పరిశీలించి వెంటనే తొలగించి వేరే చోటికి మారుస్తామని గ్రామస్థులకు హామి ఇచ్చారు. ఇప్పటి వరకు విద్యుత్ అధికారులు గ్రామానికి వచ్చి చూసింది లేదు , పనులు చేపట్టింది లేదు. విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంతోనే నిండు ప్రాణాలు, బలిపోతున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందిస్తారో లేదో వేచి చూడాలి.

## ముగిసిన వార్డు మెంబర్ల శిక్షణ తరగతులు

ప్రజాపక్షం/నర్సాపూర్: నర్సాపూర్ మండల పరిధిలోని 12 గ్రామ పంచాయతీలకు చెందిన నూతనంగా ఎన్నికైన వార్డు మెంబర్లకు ఐదు రోజులపాటు నర్సాపూర్ మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన మూడవ విడత శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. అయితే ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరైన వార్డు మెంబర్లకు ఎంపీడీఓ మహమ్మద్ మోజమ్ హుస్సేన్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాపక్షం/నిజాంపేట్ : నిజాంపేట మండల పరిధిలోని కాసింపూర్ తాడ గ్రామానికి చెందిన ధరావత్ వినోద్, కు రోడ్డు ప్రమాదంలో గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ రామచందర్ నాయక్ బాధిత కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికలలో ఏదైనా ప్రమాదానికి గురైన వారికి ఆర్థిక సాయం అందిస్తానన్న మాటకు కట్టుబడి ఉన్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేష్, సుభాష్, రాజు, గణేష్,లు ఉన్నారు.

## పాపన్నపేటలో కాంగ్రెస్ దిష్టిబొమ్మ దహనం

ప్రజాపక్షం/పాపన్నపేట:చట్ట సభల్లో 33 శాతం మహిళా రిజర్వేషన్ల బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసినందుకు నిరసనగా పాపన్నపేటలో సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద భాజపా శ్రేణులు కాంగ్రెస్, మిత్రా పక్షాల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తున్న చారిత్రక బిల్లును అడ్డుకోవడం తగదని, మహిళా సాధికారతకు కాంగ్రెస్ అడ్డంకిగా మారిందని వారు విమర్శించారు. భవిష్యత్తులో మహిళలందరూ కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలన్నారు. భాజపా జిల్లా నాయకులు బికొండ రాములు, మండల నాయకులు చంద్రన్న, సుంకరి కిష్టయ్య, భాగేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠరథం డొనేట్ చేసిన ఫ్లెమింగ్ పరిశ్రమ యాజమాన్యం

ప్రజాపక్షం/శివ్వంపేట : శివ్వంపేట మండలం పెద్దగొట్టిముక్ల గ్రామానికి ఫ్లెమింగ్ పరిశ్రమ యాజమాన్యం రూ. 3లక్షల విలువ చేసే వైకుంఠ రథాన్ని సర్పంచ్ మోకాళ్ల నవీన్, మాజీ ఎంపీటీసీ ధర్మారెడ్డి ల ఆధ్వర్యంలో గ్రామానికి అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నవీన్ మాట్లాడుతూ తమ గ్రామానికి వైకుంఠరథాన్ని అడిగిన వెంటనే కాదనకుండా అందజేసినందుకు గ్రామస్థులందరి తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. అందుకు సహకరించిన ఎండి ప్రకాశ్, హెచ్ఆర్‌లు రాజేందర్, మనోహర్‌లకు చొరవ మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆంజనేయులు, వార్డుసభ్యులు బేరి సాయికుమార్, కాళ్ల హరీశ్, మంత్రి ఎలెందర్, చాలి ఎలెందర్, నాయకులు మురళీమనోహర్‌రెడ్డి, బింగి కృష్ణ, కమ్మ నగేష్, మాసయ్య, పోచయ్య, సామల వెంకటేశ్, మోకాళ్ల శ్రీనివాస్, జంగం మల్లేశం, అరవింద్ రెడ్డి, అనీల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రమాదాల నివారణకు హెల్మెట్ బ్యాంక్

ప్రజాపక్షం/నిజాంపేట్ : నిజాంపేట మండల కేంద్రంలో శనివారం ఎస్ఐ రాజేష్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ వాహనాల తనిఖీల నేపథ్యంలో ఎస్ఐ వినూత్న ఆలోచనతో హెల్మెట్ పెట్టుకున్న వారికి జరిమానా విధించకుండా హెల్మెట్ కొనుగోలు చేసి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరైయ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డుపై వెళ్లే వాహనదారులకు ఫైన్లు విధించకుండా హెల్మెట్ ను కొనుగోలు చేస్తున్నామన్నారు. తద్వారా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉంటాయని ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ పోలీస్ శాఖ సహకరించాలని కోరారు. అలాగే హెల్మెట్ లేనివారి కోసం హెల్మెట్ బ్యాంకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తక్కువ ధరలో హెల్మెట్లను అందజేస్తున్నామని ఈ చక్కటి అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మురళీధర్, ప్రకాష్, కానిస్టేబుల్ నవీన్, విజయ్, మహేష్, అశోక్, రమేష్ లు ఉన్నారు.

## టిపిటిఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సును విజయవంతం చేయండి



**ప్రజాపక్షం/తొర్రూరు :** హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 30న టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్ర విద్యా సదస్సులో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని టీపీటీఎఫ్ ఉపాధ్యాయ దర్శిని సంపాదకులు సూరం ఉపేందర్‌రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ సోమారపు ఐలయ్య పిలుపునిచ్చారు. డివిజన్ కేంద్రంలోని తొర్రూరు ఉన్నత పాఠశాల ఆవరణలో మండల శాఖ అధ్యక్షులు, జిల్లా కార్యదర్శి కొండం జనార్ధన్, మండల శాఖ ప్రధాన కార్యదర్శి కొలుపుల శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యా సదస్సు వాల్ పోస్టర్, కరపత్రాలను శనివారం ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ విదాయరంగ అభ్యున్నతి కోసం, ఉపాధ్యాయ ఉద్యమ విధానంపై చర్చించి మార్గదర్శనం చేసేందుకు ప్రొఫెసర్ హరగోపాల్, కోదండరామ్, సీహెచ్.కాశీం, కె.శ్రీనివాస్, ఈ.నికోలస్‌లు వక్తలుగా పాల్గొంటున్నారని తెలిపారు. ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ బాధ్యులు కాటం అనంతరెడ్డి, బోగ సంపత్, అయిత కృష్ణ, తన్నీరు అశోక్, జంపాల ఉప్పలయ్య, బూర్గుల యాకమధు, సీనియర్ కార్యకర్తలు కొయ్యడ కుమారస్వామి, బేతమల్ల శ్రీను, యాకూబీ, గీత, విజయలక్ష్మి, సంధ్య, సుమలత, గీత, సరిత, ఆంజనేయులు, సారయ్య, యాకయ్య, సోమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## సితానగరంలో తోలి గ్రామసభ

**ప్రజాపక్షం/గూడూరు:** గూడూరు మండలంలోని సీతానాగరం గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ భూక్య మంగిలాల్ అధ్యక్షతన తొలిసారిగా గ్రామసభను అధికారులతో కలిసి ఘనంగా నిర్వహించారు.ఈసమావేశానికి ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ హాజరై గ్రామ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. గ్రామసభలో పాల్గోన్న ఎమ్మెల్యే గ్రామ ప్రజలను ఒక్కొరిని అడిగి వారి సమస్యలను తెలుసుకుంటూ వెంటనే సంబంధిత అధికారులతో మాట్టాడాలరు ముఖ్యంగా ఎండాకాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గ్రామంలో అవసరమైనంత మేరకు విద్యుత్ స్తంభాలు (పోల్స్) ఏర్పాటు చేసి కరెంట్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని అదేశించారు.అలాగే ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన అబ్దిదారులను గుర్తించి వారికి న్యాయం జరిగేలా అదికారులు సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు.గ్రామంలో రహదారులు దెబ్బతిన్నాయని గ్రామస్తులు తెలియజేయడంతో భూపతిపేట నుంచి బీమునిపాదం వరకు ఉన్న రహదారి దుస్థితిపై ఎమ్మెల్యే స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో నెక్కోండ మార్కెట్ కమిటి వైస్ చైర్యన్ ఎడ్ల నరేష్ రెడ్డి ఉపసర్పంచ్ తౌవురెడ్డి నరేందర్ రెడ్డి ఎంపిడివో సత్యనారాయణ అదికారులు పాల్గోన్నారు.

## పేద విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ

**ప్రజాపక్షం/మరిపెడః** సామజిక సేవలో భాగంగా పరీక్షలకు సిద్దమవుతున్న పేద విద్యార్థులకు చేయుతనివ్వడం సంతోషంగా భావిస్తూన్నామని ఖమ్మం పట్టణంలోని ప్రముఖ శ్రీ సాయి మరుతి సూపర్ స్పెషాలిటి హాస్పిటల్ ప్రతినిధి విజయ్ రెడ్డి అన్నారు.శనివారం అయన మహబుబాబాద్ జిల్లా మరిపెడ మండల పరిధిలోని మహాత్మజ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో తాళ్ళ ఊకల్ గ్రామ సర్పంచ్ తప్పేట్ల శ్రీనివాస్ అధ్వర్యంలో 500ల మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను ఆ పాఠశాల ప్రిన్సిపాల్ ఏన్.అనిత చేతుల మీదుగా అందజేశారు.తాళ్ళ ఊకల్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నా 100 మంది పేద విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు.ఈ సందర్బంగా హాస్పిటల్ ప్రతినిధి విజయ్ రెడ్డి మాట్లడుతు,ఎంతో మంది ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నా పేద విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్ధానలకు ఏదిగి డాక్టర్లుగా పని చేస్తూన్నరని,మీరు కూడ అదే విధంగా కష్టపడి చదివి పైకిరావలనీ అన్నారు.పేద విద్యార్థులకు తమకు తోచిన సహాయం చేయడం కర్తవ్యంగా భావిస్తూన్నమని అన్నారు.ఈ కార్యక్రమంలో వారి వెంట తాళ్ళ ఊకల్ గ్రామ సర్పంచ్ తప్పేట్ల శ్రీనివాస్,అడ్వకేట్ మహేష్, పాఠశాల ప్రిన్సిపాల్ ఏన్ అనిత,ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గోన్నారు.

# హైకోర్టు ఆదేశాలను ధిక్కరించిన అధికారులు..?



**ప్రజాపక్షం/కాటారం:** హైకోర్టు ఆదేశాలు ధిక్కరిస్తూ పట్టా భూమిలో నిర్మించుకున్న ఇంటిని అధికారులు అకారణంగా కూల్చివేసారని కాటారం మండలం పోతులవాయి గ్రామానికి సంబందించిన పొట్ట పోచమ్మ,భర్త పొట్ట పోచయ్య ఆవేదన వ్యక్తం చేసారు.శనివారం భూమి వద్ద పాత్రికేయులతో మాట్డాతూ పోతులవాయి శివారులోని 254/2 సర్వే నంబరు గల భూమి 1996లో పట్టా ఇచ్చారని అప్పటి నుండి 30 సంవత్సరాలు కావస్తున్న భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని అన్నారు.ఇటీవల కొంతమంది భూ ఖబ్జాకు ప్రయత్నిస్తున్నారని ఈ నెల 9వ తేదీన పోలీసు,రెవెన్యూ అధికారులు తమకు ఉన్నతాధికారుల ఆర్డర్లు ఉన్నాయని సర్వే నిర్వహిస్తామని చెప్పి ఎలాంటి సర్వే నిర్వహించకుండా దౌర్జన్యంగా తమ ఇంటిని కూల్వియడంమే కాకుండా తనను బలవంతంగా ఈడ్చుకుని వెళ్లి జీపులో ఎక్కించి తన కళ్లముందే తన ఇంటిన కూల్చేసారని ఆవేదన వ్యక్తం చేసారు.కోర్టు తీర్పును ధిక్కరిస్తూ దౌర్జన్యంగా చట్టాలను ఉల్లంఘించడంతో పాటు మానవహక్కులకు భంగం కలిగించారని అన్నారు. ఈ విషయంపై రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు,జిల్లా కలెక్టర్ ,ఎస్పి తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.బహుజన్ సమాజ్ పార్టీనాయకులు సదానందం,నియోజక వర్గ ఇంచార్జి రవికుమార్,తదితులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక శోభతో పులకించిన ఏజెన్సీ

**ప్రజాపక్షం/ఏటూరునాగారం:** ఏటూరునాగారం మండల కేంద్రం శనివారం సాయంత్రం భక్తిభావంతో ఉప్పొంగింది. హిందూ ధర్మ సమ్మేళన సమితి ఆధ్యర్యంలో నిర్వహించిన హిందూ ధర్మ సమ్మేళనం అత్యంత వైభవంగా సాగింది. సనాతన ధర్మ పరిరక్షణ, హిందూ సమాజనంలో ఏకాత్మతా భావాన్ని పెంపొందించడమే. లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి వేలాదిగా హిందూ బందువులు తరలివచ్చారు. సాయంత్రం 6 గంటలకు ఏటూరు నాగారం కేంద్రం లోని చత్రపతి శివాజీ (వై జంక్షన్) వద్ద నుంచి శోభాయాత్ర ప్రారంభమైంది. శివాజీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన అనంతరం.కాషాయ జెండాలతో, డప్పు వాయిద్యాల మధ్య యాత్ర ముందుకు సాగింది. ముఖ్య వీదుల గుండా సాగిన ఈ యాత్రలో యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జై శ్రీరామ్ నినాదాలతో ఏటూరునాగారం పూరవీధులు మార్మోగాయి. అయితే, శోభాయాత్ర అనంతరం స్థానిక రామాలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామాలయం ఫంక్షన్ హాల్ ఆవరణలో జరిగిన దర్మ సమ్మేళనంలో కొత్తపల్లి కృష్ణానంద స్వామి, ఆశ్రమ పీఠాదిపతి శ్రీశ్రీశ్రీ కృష్ణానంచరిగి స్వామి ఆశీర్వాద ప్రసంగం చేశారు. గడప లోపలే కులం గడప దాటితే మనమందరం హిందువులం అనే నినాదంతో హిందూ సమాజం ఐక్యంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. స్వదర్మం పట్ల అంకితభావం, సేవాగుణం కలిగి ఉండాలని భక్తులకు స్వామి హితవు పలికారు అంతేకాకుండా, వరంగల్ విభాగ సంపర్క ప్రముఖ్ జూలపల్లి కరుణాకర్, ప్రముఖ న్యాయవాది, రాష్ట్ర సేనిక సమితి జిల్లా కార్యవాహిక సముద్రాల కవిత ముఖ్య వక్తలుగా హాజరై ప్రసంగించారు. జాతీయ సమైక్యతకు హిందువుల ఐకృత ఎంతో అవసరమని వారు పేర్కొన్నారు. సనాతన ధర్మంలోని గొప్పతనాన్ని, సాంస్కృతిక విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి యువతపై ఉందని వివరించారు. సమ్మేళనంలో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో హిందూ ధర్మ సమ్మేళన సమితి ప్రతినిధులు, వివిధ హిందూ సంఘాల నాయకులు, అన్ని గ్రామాల నుంచి తరలివచ్చిన హిందూ. బంధువులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మూడేళ్లుగా రైతులను గోస పెడుతున్నారు

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** రైతులు ప్రజలను మూడేళ్లుగా నీరందించక గోస పెడుతున్నారని మాజీ మంత్రి ఎరవెల్లి దయాకర్ రావు ఆరోపించారు.శనివారం జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలంలోని మేడిగడ్డ ప్రాజెక్టును మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అధ్యక్షతన మాజీ మంత్రిరాజయ్య,మాజీ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్,మాజీ ఎంపి మలోత్ కవిత,మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్,ఆరూరి రమేష్,దాసరి మనోహర్ రెడ్డి,గండ్ర వెంకట రమణా రెడ్డి,జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి,భూపాలపల్లి జిల్లా మాజీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి,మాజీ కార్పోరేషన్ చైర్మెన్ వాసుదేవా రెడ్డితో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు నల్గోండలో ఈ నాడు జగిత్యాలలో మీటింగ్‌పెడితే రేవంత్ రెడ్డి బయటకు వస్తున్నాడని అన్నారు.కేసిఆర్‌సభకు ముందు మీటింగ్లు పెట్టడం కాదని విమర్శించారు.దమ్ముంటే ప్రజలు వాలంటీర్లుగా వచ్చే సభలు పెట్టాలని అప్పుడు రేవంత్ రెడ్డి,శ్రీధర్ బాబు లకు తెలుస్తుందని అన్నారు.మేడిగడ్డ బ్యారేజ్‌కు మరమ్మత్తులు చేస్తామని ఎల్ అండ్ టి కంపెనీ వాళ్లు హామీ ఇచ్చారని ఐనా అప్పటి ప్రభుత్వాన్ని బద్నాం చేసి మూడేళ్ల నుండి తెలంగాణ రైతులను గోసపెడుతున్నారని అన్నారు.రెండు పిల్లర్లు మాత్రమే కుంగితే పూర్తి ప్రాజెక్టు కూలిపోయిందని ప్రచారం చేసి గత ఎన్నికల్లో లబ్ధిపొందారని కానీ ఈనాడు ప్రజలకు అర్థమౌతోందని ఎక్కడా ఏ ఎన్నికలు పెట్టినా ప్రజలు తిరస్కరిస్తారని అన్నారు.మూడేళ్లుగా ఇక్కడ ఇసుక మాఫియా నడుస్తుంటే శ్రీధర్ బాబు ఏం చేస్తున్నాడని ప్రశ్నించారు.కాంగ్రేస్‌పార్టీ వైఫల్యం వల్ల తెలంగాణాలో పొలాలు ఎండిపోతున్నాయని ,సకాలంలో ఎరువులు అందడం లేదని రైతు బోనస్,రైతు బందు ఇవ్వడం లేదని అన్నారు. శ్రీరాంసాగరకు నీళ్లు రాకుండా చేసిన సమయంలో తనతో కలిసి రేవంత్ రెడ్డి ధర్నా చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు.

## ఆదివాసుల చట్టాల అమలులో ప్రభుత్వాలు విఫలం

**ప్రజాపక్షం/వెంకటాపురం(నూగూరు):** ఆదివాసులకు రాజ్యాంగబద్ధంగా కల్పించిన చట్టాలు హక్కులను పాలక ప్రభుత్వాలు అమలు చేయడంలో విఫలం చెందాయని టిబిఏఎస్ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు అన్నారు. శనివారం వెంకటాపురం మండల కేంద్రంలో తెలంగాణ భూమి పుత్ర ఆదివాసీ సంఘం మండల కార్యాలయంలో టిబిఏఎస్ రాష్ట్ర అధ్యక్షులు పూనం రామచంద్రరావు సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండాను ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివాసులకు రాజ్యాంగబద్ధంగా కల్పించిన చట్టాలు హక్కులను పాలక ప్రభుత్వాలు అమలు చేయడంలో విఫలం చెందారని ఆయన అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో జీవో నెంబర్ 3 స్థానంలో మరొక జీవో తీసుకువచ్చి ఆదివాసీ నిరుద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 1/59, 1/70 చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఏజెన్సీ ప్రాంతానికి గిరిజ




నేతరుల వలసలను అరికట్టాలని ఆయన అన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త ఆదివాసీ జాతి హక్కుల రక్షణకై ఉద్యమించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. భూమిపుత్ర ఆదివాసీ సంఘ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన తుడుం దెబ్బ జిల్లా నాయకత్వం బృందం చింత సోమరాజు ఎట్టి రాజబాబు కూర్చుంటే టిబిఏఎస్ జిల్లా కన్వీనర్ పూనం మనేశ్వరరావు, వాసం లక్ష్మయ్య, గొంది శేషగిరి, జజ్జరి నారాయణమ్మ, ఇరుప లక్ష్మి, పొడెం రాజేష్, తాటి లక్ష్మణ్, రామ చంద్ర ప్రసాద్, కుదుముల నిరంజన్, పూనమ్ సాయి చరణ్, గొడ్డె బాలాజీ, మద్ద నరసింహారావు, శ్యామల ప్రసాద్, తాటి నరసింహారావు, పాల్గొన్నారు.

## రెవెన్యూ కాలువ ఆక్రమణలు

**ప్రజాపక్షం/గూడూరు:** గూడూరు మండల కేంద్రంలో రెవెన్యూ కాలువను అక్రమంగా అక్రమించి రియల్ ఎస్టేట్ కార్యకలాపాలు నిర్వహిస్తూన్నారనే ఆరోపణలపై గ్రామ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.కొత్తకుంట చెరువు నుండి పారకం కాలువ ద్వారా కొడి చెరువుకు వెళ్లాల్సిన సుమారు 300 మీటర్ల పోడవు 10 అడుగుల వెడల్పు గల కాలువను కొంతమంది వ్యాపారులు పూరించి ఆక్రమించుకున్నట్లు స్థానికులు పేర్కోన్నారు.ఈకాలువ మూసివేయడం వల్ల వర్షాకాలంలో చంద్రుగూడెం ప్రాంతంలో నీటి ప్రవాహం నిలిచిపోవడంతో ఇళ్లలోకి వరద నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని తెలిపారు. సమస్య తీవ్రత పెరుగుతున్నప్పటి సంబంధిత ఇరిగేషన్ మరియు రెవెన్యూ శాఖ అధికారులు స్పందించకపోవడం పట్ల గ్రామస్తులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూములపై జరుగుతున్న ఈ ఆక్రమణల వెనుక ఉన్నావారు ఎవరు? వారికి ఎవరెవరు మద్దతు ఇస్తున్నారు? అనే ప్రశ్నలు ప్రస్తుతం ప్రజల్లో చర్చనీయాంశంగా మారాయి. చట్టాన్ని విస్మరించి ప్రభుత్వ ఆస్తులను ఆక్రమిస్తున్న వారిపై తక్షణమే కఠన చర్యలు తీసుకొవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీకి చెందిన నాయకలు కటర్ సింగ్ భూక్య సురేష్ నాయక్ రహీం పాష కాయితోజు దేవేందర్‌చారి నూకల అశోక్ మండల కుమార్ తదితరులు పాల్గోన్నారు.

**ఆక్రమణలకు గురైతే కఠన చర్యలు తీసుకుం-టాం: ఏడబ్ల్యుఈ శ్రీదేవి**

రెవెన్యూ కాలువపై ఆక్రమ అక్రమణలు రుజువైతే ఎవరైనా వారిపై కఠన చర్యలు తీసుకుంటామని ఎడబ్ల్యుఈ శ్రీదేవి అన్నారు.శనివారం ఆమే గ్రామస్తులతో మాట్లాడుతూ దాని సర్వే చేసి దానిలో ఎవరు ఆక్రమణలు చేసిన వారిపై కఠన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.